Follow: @ANNTELUGU
28-06-2025
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 205 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




### నా ఫోన్ కూడా
## ట్యాప్ చేశారు
### మంత్రి జూపల్లి కృష్ణారావు

బీఆర్ఎస్‌ది అవినీతి, కుటుంబ పాలన

తల తిక్క పనుల వల్లే ఆ పార్టీ కుప్పకూలింది

కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు కూడా బీజేపీకి లేదు

ఆదిలాబాద్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే నా లక్ష్యం

**ఆదిలాబాద్, మహా:** కేసీఆర్ ప్రభుత్వంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని, తల తిక్క పనులతోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని, అందుకే కుప్పకూలిపోయిందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ ప్రజా సేవాభవన్ కంది శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ లు చేయడం ఆదర్శ పాలన ఎట్లా అవుతుందనీ ప్రశ్నించారు.

మిగతా 6లో

**టాప్ న్యూస్**

### ఆర్అండ్‌బీలో పదోన్నతుల పండుగ
- 68 మందికి ప్రమోషన్లతో పాటు పోస్టింగ్స్
- డిప్యూటీ ఇంజనీర్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ప్రమోషన్స్
- ఉత్తర్వులు జారీ చేసిన ఎఫ్ఏసీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ

02

### కవిత ఎవ్వరు బీసీనా?
- పవర్‌లో ఉన్నప్పుడు ఎందుకు గుర్తుకు రాలే?
- వారికి ఏమీ ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా?
- ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప ఏమీ ఉండదు
- ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారా?
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



02

### పురపాలక ఎన్నికలు ఎందుకు నిర్వహించట్లేదు?
- ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు
- జూలై 11న విచారణ



02

# రాహుల్ గాంధీ సక్సెస్
### ఎల్ఓపీగా తొలి ఏడాది పూర్తి

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై ప్రశంసలు

అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారన్న కాంగ్రెస్

రాహుల్ డిమాండ్ తోనే దేశవ్యాప్త కులగణన.. మోడల్ గా తెలంగాణ

ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం పెంచేలా పారదర్శకతకు ఒత్తిళ్ళు

కేంద్రాన్నినిలదీత.. ప్రతిపక్షాల ఐక్యత



(కంది. రామచంద్రారెడ్డి)

రాహుల్ గాంధీ.. లోక్ సభలో విపక్షనేతగా తన గళం మరింత పదునుగా వినిపించడం ప్రారంభించి ఏడాది. ఈ ఏడాది కాలంలో రాహుల్ ఎలుగెత్తిన అంశాలు.. సాధించిన విజయాలు ఎన్నో. రాహుల్ విజయాల్లో కులగణన ఓ మెచ్చు తునక. రాజ్యాంగాన్ని కాపాడతామని హామీ ఇచ్చే ఏకైక నేత రాహులే. రాహుల్ విపక్ష నేతగా బాధ్యతలు చేపట్టక ముందు ఆయనను అనుభవం లేని వ్యక్తిగా బీజేపీ విమర్శించేది. కానీ ప్రతిపక్ష నేతగా ఏడాది వ్యవధిలో రాహుల్ వివిధ రాజకీయ, సామాజిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై లోతైన అవగాహనను ప్రదర్శించారు. రాష్ట్రాల్లో, పార్లమెంటు లోపల, వెలుపల పోరాడారు. రాహుల్ ప్రస్తావించిన అనేక సమస్యలపై అటు కేంద్రం, ఇటు ఎన్నికల సంఘంతో పాటు అనేక సంస్థలు, సంఘాలు.. వ్యవస్థలు స్పందించాయి.

వివరాలు 2లో

# హైడ్రా.. ఈగల్.. రేవంత్ తగ్గేదెలే
### పేర్లతోనే హడల్.. ఆచరణలోనూ మోడల్

ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టించిన హైడ్రా

హైడ్రాకు మద్దతుగా.. వ్యతిరేకంగా ఆందోళనలు

మరో సంచలనానికి సిద్ధమవుతున్న ఈగల్

డ్రగ్స్ విక్రయ రాకెట్ పై నిఘా.. కాలేజీలపై ఫోకస్



**హైదరాబాద్, మహా:** తెలంగాణ సర్కార్ అక్రమాలు.. ఆక్రమణలు.. అనర్థాలపై తగ్గేదెలే అంటూ యుద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన హైడ్రా అక్రమార్కుల్లో.. ఆక్రమణదారుల్లో ఎంత హడల్ పుట్టించిందో రాష్ట్రమే కాదు దేశమంతా తెలుసు. ఇపుడు ఈగల్ కూడా అదే పద్ధతిలో గద్దలా వాలేందుకు సిద్ధమైంది. ఎంతటివారున్నా.. ఎలాంటి వారున్నా.. తప్పుచేస్తే దండించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీపడరని హైడ్రా, పుష్ప సంఘటనలు నిరూపించాయి. ఇపుడు ఈగల్ తో డ్రగ్స్ గంజాయి వ్యాపారులకు వ్యసనపరులకు దబిడిదిబిడే అని పోలీసువర్గాలు హెచ్చరిస్తున్నాయి.

వివరాలు 3లో



## గిగ్ వర్కర్లకు తీపి కబురు
### వారి సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు

సుమారు 4.5 లక్షల మంది లబ్ధి పొందుతారు.. మంత్రి వివేక్ వెంకట స్వామి వెల్లడి

**హైదరాబాద్, మహా:** తెలంగాణలోని గిగ్ వర్కర్లకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రకటించారు. త్వరలోనే గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ.. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త చట్టాన్ని తీసుకువస్తామని మంత్రి వివేక్ స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటికే రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాయన్నారు.

మిగతా 2లో

## నగరవాసులకు గుడ్ న్యూస్
### నేడే పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఓపెనింగ్
- ఎస్ఆర్డీపీ కింద రూ. 182.72 కోట్ల వ్యయంతో నిర్మాణం
- 1.2 కి.మీ పొడవు.. 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్‌లతో ఫ్లైఓవర్



02

## తవ్వే కొద్దీ నెంబర్లు!
- వేల ఫోన్లు ట్యాప్ చేసినట్లుగా సీడీఆర్ ఆధారాలు లభ్యం
- సిట్ ముందుకు భారీగా బాధితులు
- స్టేట్ మెంట్లు రికార్డు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు తవ్వేకొద్దీ లోతులకు వెళ్లిపోతోంది. వేల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లుగా సీడీఆర్ ఆధారాలు లభ్యమవుతున్నాయి. వీలైనంత మంది స్టేట్‌మెంట్లను పోలీసులు నమోదు చేస్తున్నారు. ఇలా ట్యాపింగ్ చేసిన నెంబర్లలో న్యాయమూర్తులు, సినీ తారలవి కూడా ఉండటంతో దర్యాప్తు చేస్తున్న అధికారులు కూడా అవాక్కవుతున్నారు.




**ట్యాప్ చేస్తున్న సీడీఆర్‌లు..**

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ట్యాపింగ్ జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి.

మిగతా 2లో

## ప్రముఖ టీవీ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య



**హైదరాబాద్ సిటీ, మహా :** ప్రముఖ తెలుగు టీవీ యాంకర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన హైదరాబాద్ లో సంచలనంగా మారింది. ఓ టీవీ న్యూస్ ఛానెల్ లో యాంకర్‌గా పనిచేస్తున్న స్వేచ్ఛ తన ఇంట్లో శుక్రవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడింది. జవహర్ నగర్ లోని తన నివాసంలో ఉరివేసుకొని సూసైడ్ చేసుకున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు, ఆమె బాడీని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె తన తల్లి శ్రీదేవితో కలిసి రామ్ నగర్ లో నివాసం ఉంటుండగా.. జవహర్ నగర్ నివాసానికి ఎందుకు వెళ్ళిందనే అనుమానాలు చోటు చేసుకున్నాయి. స్వేచ్ఛ ఆత్మహత్య సమాచారం తెలుసుకున్న బంధువులు, సన్నిహితులు ఆస్పత్రికి తరలివెళ్ళారు. జర్నలిస్టు నేతలు, పలువురు ప్రముఖులు సంఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### ఇంజనీరింగ్ కౌన్సెలింగ్
## షెడ్యూల్ విడుదల
### మూడు విడతల్లో ఈఏపీసెట్ కౌన్సెలింగ్

నేటి నుంచి జులై 7 వరకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం

ముఖ్యమంత్రి ఆగ్రహంతో షెడ్యూల్ విడుదల చేసిన అధికారులు

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో కన్వీనర్ కోటా ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 28 నుంచి ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. మొట్టమొదటిసారి జోసా పద్ధతిలోనే టీజీఈఏపీలోనూ మాక్ కౌన్సిలింగ్‌ని నిర్వహించారు. ఈ పద్ధతిలో ఎంపిక చేసుకున్న కళాశాలల నుంచి మొదటి సీట్లను కేటాయించనున్నారు.

మిగతా 2లో



### మొదటి విడత
మొదటి విడత కౌన్సిలింగ్ ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభంకానుంది. ఈ నెల 28 నుంచి జులై 7వ తేదీ వరకు ఆన్లైన్ స్లాట్ బుక్కింగ్‌కి అవకాశం కల్పించనున్నారు. జులై 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు స్లాట్ బుక్కింగ్, 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. జులై 13వ తేదీ లోపు మాక్ కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపు చేయనున్నారు. విద్యార్థులు వెబ్ ఆప్షన్లలో మార్పు లేకపోతే అవే సీట్ల కేటాయింపును ఫైనల్ చేయనున్నారు. జులై 18వ తేదీలోపు మొదటి విడత కౌన్సిలింగ్ సీట్లను కేటాయించనున్నారు.

### రెండో విడత
జులై 25న రెండో ఫేజ్ స్లాట్ బుక్కింగ్ కి అవకాశం కల్పించి 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 26,27 తేదీల్లో వెబ్ ఆప్షన్లు స్వీకరించనున్నారు. జులై 30వ తేదీలోపు సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేయనున్నారు. రెండో విడత కౌన్సిలింగ్ తర్వాత విద్యార్థులు జులై 31 నుంచి ఆగస్టు 2వ తేదీల్లోపు తమకు కేటాయించిన కళాశాలల్లో వ్యక్తిగతంగా రిపోర్టు చేయాల్సి ఉంటుంది. అన్ని కళాశాలల నుంచి విద్యార్థుల జాయినింగ్ సమాచారం తీసుకుని మిగతా సీట్లకు ఆగస్టు 5 నుంచి స్లాట్ బుక్కింగ్ చేపట్టనున్నట్టు టీజీఈఏపీసెట్ అడ్మిషన్స్ కమిటీ ప్రకటించింది.

### మూడో విడత
ఆగస్టు 5న మూడో విడత కౌన్సిలింగ్ స్లాట్ బుక్కింగ్ కి అవకాశం ఇచ్చి 6న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 6,7 తేదీల్లో వెబ్ ఆప్షన్లు స్వీకరిస్తారు. ఆగస్టు 10వ తేదీలోపు ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. మూడు విడతల కౌన్సిలింగ్ పూర్తైన తర్వాత ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశం కల్పించనున్నట్టు అడ్మిషన్స్ కమిటీ పేర్కొంది. ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఆగస్టు 18,19 తేదీల్లో ఆప్షన్లను తీసుకుని ఆగస్టు 22వ తేదీలోపు సీట్లకేటాయింపును పూర్తి చేయనుంది.

# కవిత ఎవ్వరు బీసీనా?

## పవర్‌లో ఉన్నప్పుడు ఎందుకు గుర్తుకు రాలే?

- వారికి ఏమీ ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా?
- ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప ఏమీ ఉండదు
- ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారా?
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని, మొట్టమొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని, దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ ములాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు.

**కాంగ్రెస్‌ది రోజురోజుకో కథ..**

బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించుకోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

# రాహుల్ గాంధీ సక్సెస్



## ఎల్ఓపీగా తొలి ఏడాది పూర్తి

### లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై ప్రశంసలు

- అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారన్న కాంగ్రెస్
- రాహుల్ డిమాండ్ తోనే దేశవ్యాప్త కులగణన.. మోడల్ గా తెలంగాణ
- ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం పెంచేలా పారదర్శకతకు ఒత్తిళ్ళు
- కేంద్రాన్నినిలదీత.. ప్రతిపక్షాల ఐక్యత

(కంది. రామచంద్రారెడ్డి)

> **రాహుల్ గాంధీ.. లోక్ సభలో విపక్షనేతగా తన గళం మరింత పదునుగా వినిపించడం ప్రారంభించి ఏడాది. ఈ ఏడాది కాలంలో రాహుల్ ఎలుగెత్తిన అంశాలు.. సాధించిన విజయాలు ఎన్నో. రాహుల్ విజయాల్లో కులగణన ఓ మెచ్చు తునక. రాజ్యాంగాన్ని కాపాడతామని హామీ ఇచ్చే ఏకైక నేత రాహులే. రాహుల్ విపక్ష నేతగా బాధ్యతలు చేపట్టక ముందు ఆయనను అనుభవం లేని వ్యక్తిగా బీజేపీ విమర్శించేది. కానీ ప్రతిపక్ష నేతగా ఏడాది వ్యవధిలో రాహుల్ వివిధ రాజకీయ, సామాజిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై లోతైన అవగాహనను ప్రదర్శించారు. రాష్ట్రాల్లో, పార్లమెంటు లోపల, వెలుపల పోరాడారు. రాహుల్ ప్రస్తావించిన అనేక సమస్యలపై అటు కేంద్రం, ఇటు ఎన్నికల సంఘంతో పాటు అనేక సంస్థలు, సంఘాలు.. వ్యవస్థలు స్పందించాయి.**

అవమానాలు, అనుమానాల నుంచి భవిష్యత్ నాయకుడు అనే భరోసా కల్పించే వరకు రాహుల్ రాజకీయ ప్రయాణం ఓ పొలిటికల్ థ్రిల్లర్. నడిపించే నాయకుడిగా.. నిలబడి పోరాడే ధీరుడిగా లోక్ సభలో విపక్ష నేతగా, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించే నాయకుడిగా రాహుల్ ఏడాదిలోనే నిరూపించుకున్నాడు. దేశవ్యాప్తంగా రాహుల్ నిబద్ధతపై ప్రశంసల జల్లు కురుస్తోంది. లోక్ సభలో విపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో బలహీన, అణగారిన వర్గాల గొంతుక అయ్యారని విపక్ష నేతగా రాహుల్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పొగడ్తల వర్షం కురిపించింది. కాంగ్రెస్‌కు పదేళ్ల తర్వాత ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కగా, ఆ ప్రతిపక్ష హోదాకు వన్నె తెచ్చేలా రాహుల్ రాజకీయ ప్రయాణం కొనసాగించారన్న సంతోషంలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. ప్రతిపక్ష నేతలుగా పనిచేసిన ప్రత్యేక రికార్డు రాహుల్ గాంధీతో పాటు, ఆయన తండ్రి రాజీవ్ గాంధీ, తల్లి సోనియా గాంధీకి దక్కింది. ఏడు, ఎనిమిది లోక్‌సభలతో పాటు, 16, 17 లోక్‌సభల్లో గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతలెవరూ లేరు. కానీ ఇపుడు రాహుల్ తల్లి తండ్రుల బాటలో.. భారతదేశ ప్రజల ఆశాకిరణంగా ప్రకాశిస్తున్నారు. ఈ ఏడాది కాలంలో రాహుల్ గాంధీ రాజకీయ, విధానపరమైన అంశాలపై కేంద్రాన్ని నిలదీశారని కాంగ్రెస్ పేర్కొంది. కేంద్ర ప్రభుత్వాన్ని కఠినమైన ప్రశ్నలు అడిగే అగ్రగామిగా ఎదిగారని, ప్రతిపక్షాల్లో ఐక్యతను కూడా పెంచారని ప్రశంసించింది. దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో సంస్కరణలు తీసుకొచ్చారని హస్తం పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు.

**లోతైన అవగాహన**

లోక్సభలో విపక్ష నేతగా రాహుల్ తన మొదటి ఏడాది పదవీ కాలం సక్సెస్ అయ్యిందని లోక్సభలో కాంగ్రెస్ విప్ మహ్మద్ జావేద్ తెలిపారు. ఈ ఏడాదిలో రాహుల్ పార్లమెంటు లోపల, వెలుపల పేదలు, సమాజంలోని అణగారిన వర్గాల గొంతుకగా మారారన్నారు. యువతకు ఉద్యోగాలు, మహిళల భద్రత, సరిహద్దు రాష్ట్రాల్లో సామాజిక కలహాలు, అంతర్గత భద్రత, ఆర్థిక ఇబ్బందులు, స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు, విదేశాంగ విధానం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని రాహుల్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో కేంద్రానికి రాహుల్ మద్దతు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. అయితే పహల్గాం దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను కనుగొనడం గురించి మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారన్నారు. అప్పుడు రాహుల్ ను కేంద్రం టార్గెట్ చేసుకుందని వెల్లడించారు. కానీ ఆ టార్గెట్లు రాహుల్ ఎంచుకున్న మార్గం నుంచి ఆయనను దారి మళ్లించలేకపోయానన్నారు."రాహుల్ గాంధీలా రైతులు, రోజువారీ కూలీలు, విద్యార్థులు, మహిళలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల సమస్యలను దేశంలో ఎవరు లేవనెత్తుతున్నారో చెప్పండి. బీజేపీ దాడికి గురైన రాజ్యాంగాన్ని కాపాడతామని హామీ ఇచ్చే ఏకైక వ్యక్తి రాహులే. అందువల్లే ఆయన ప్రజల విపక్ష నేతగా ఎదిగారు. రాహుల్ విపక్ష నేతగా బాధ్యతలు చేపట్టక ముందు ఆయనను అనుభవం లేని వ్యక్తిగా బీజేపీ విమర్శించేది. కానీ ప్రతిపక్ష నేతగా ఏడాది వ్యవధిలో రాహుల్ వివిధ రాజకీయ, సామాజిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై లోతైన అవగాహనను ప్రదర్శించారు. రాష్ట్రాల్లో, పార్లమెంటు లోపల, వెలుపల పోరాడారు. ప్రతిపక్ష ఐక్యతను కాపాడారు. వివిధ అంశాల్లో భావసారూప్యత కలిగిన ఇతర పార్టీలను సంప్రదించారు. లోక్ సభలో సమస్యలను సమష్టిగా లేవనెత్తారు" అని మహ్మద్ జావేద్ తెలిపారు.

### రాహుల్ డిమాండ్‌తోనే కులగణన

**జనగణనలో కులగణన చేర్చాలని రాహుల్ గాంధీ మొదటి నుండీ డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ హామీనిచ్చారు. తెలంగాణలో రాహుల్ ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు. "రాహుల్ డిమాండ్ చేయడంతోనే కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 2027లో కులగణన చేపడతామని ప్రకటించాల్సి వచ్చింది. అలాగే 'రాజ్యాంగాన్ని కాపాడండి' అని రాహుల్ చేసిన ప్రచారం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం తీరుపై, ఎన్నికల నిర్వహణపై ప్రజల్లో ఉన్న అనుమానాలను తరచూ ప్రస్తావించడం ద్వారా ఈ ప్రక్రియలో పారదర్శకత కోసం రాహుల్ ప్రయత్నించారు. ఇంకా సరిహద్దు సమస్యలు, వివిధ వర్గాలపై దాడులు.. అణచివేతలపై తన గళాన్ని వినిపిస్తూ ప్రత్యామ్నాయ గొంతుకగా నిలిచారు.**

# నగరవాసులకు గుడ్ న్యూస్

## నేడే పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం

- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఓపెనింగ్
- ఎస్ఆర్డీపీ కింద రూ. 182.72 కోట్ల వ్యయంతో నిర్మాణం
- 1.2 కి.మీ పొడవు.. 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్‌లతో ఫ్లైఓవర్



**హైదరాబాద్, మహా:** ఔటర్ రింగ్ రోడ్డు నుంచి కొండాపూర్ మార్గంలో నిర్మించిన పీ జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్ ను నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి కొండాపూర్ వరకు అత్యాధునిక మల్టీలెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్ నుండి కొండాపూర్ హఫీజ్‌పేట్ మార్గాలకు వెళ్లే వాహనదారులకు, అలాగే, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంతో పాటు, ట్రాఫిక్ సమస్య తీరుతుంది. కొండాపూర్ ప్రాంతం నుంచి, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుండి కొండాపూర్ ప్రాంతాలకు గచ్చిబౌలి వద్ద ఎటువంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా నేరుగా చేరుకోవడానికి వీలు కలుగుతుంది.

**1.2 కి.మీ పొడవు.. 24 మీటర్ల వెడల్పుతో..**

రహదారి అభివృద్ధి కార్యక్రమం కింద రూ. 182.72 కోట్ల వ్యయంతో నిర్మించిన 1.2 కి.మీ. పొడవు 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్‌లతో నిర్మించారు. ఆ జంక్షన్ లో గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్, శిల్పా లేఅవుట్ ఫేజ్ 1, ఫేజ్ 2 ఫ్లైఓవర్లు ఒకదానిపై మరొకటి ఉండగా మూడవస్థాయిలో ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మించారు. హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి ముఖ్యంగా హెచ్ సిటీలో మౌలిక సదుపాయాల పెద్దపీట వేస్తున్నారు. అభివృద్ధి కోసం రూ. 7032 కోట్ల వ్యయంతో 58 పనులను హెచ్ సిటీ ద్వారా చేపట్టడానికి రంగం సిద్ధమైంది. వీటిలో 28 ఫ్లైఓవర్లు, 13 అండర్‌పాస్‌లు, 4 ఆర్ ఓ బీలు, 03 రైల్వే అండర్‌బ్రిడ్జిలు, 10 రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు.

# ఆర్అండ్‌బీలో పదోన్నతుల పండుగ

- 68 మందికి ప్రమోషన్లతో పాటు పోస్టింగ్స్
- డిప్యూటీ ఇంజనీర్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ప్రమోషన్స్
- ఉత్తర్వులు జారీ చేసిన ఎఫ్ఏసీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ

**హైదరాబాద్, మహా:** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త అందించింది. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ(ఆర్అండ్‌బీ)లో ప్రమోషన్ల పండుగ వాతావరణం నెలకొంది. ఒక్కరోజే 64 మంది డిప్యూటీ ఇంజనీర్లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా ప్రమోషన్లతో పాటు పోస్టింగ్స్ ఇచ్చారు. ఈ మేరకు ఎఫ్ఏసీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్అండ్‌బీ బలోపేతంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి సారించారు. మంత్రి ఆదేశాలతోనే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ప్రమోషన్లు పొందిన అధికారులు మంత్రికి కృతజ్ఞతలు చెప్పారు.

# గిగ్ వర్కర్లకు తీపి కబురు

## వారి సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు

- సుమారు 4.5 లక్షల మంది లబ్ధి పొందుతారు..
- మంత్రి వివేక్ వెంకట స్వామి వెల్లడి

(మొదటిపేజీ తరువాయి)

అదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా అలాంటి చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు మంత్రి వివేక్ తెలిపారు.

**4.5 లక్షల మందికి లబ్ధి..**

గిగ్ వర్కర్ల హక్కుల అమలు కోసం ఇప్పటివరకు 66 సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందాయని ఆయన వెల్లడించారు. ఈ విషయంలో ప్రభుత్వం తొలి అడుగు వేయబోతోందని, గిగ్ వర్కర్లకు సంబంధించిన కొత్త చట్టాన్ని త్వరలోనే కేబినెట్ ముందుకు తీసుకురాబోతున్నామని అన్నారు. మంత్రివర్గ ఆమోదం పొందిన తర్వాత ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కొత్త చట్టం ద్వారా తెలంగాణ వ్యాప్తంగా సుమారు 4.5 లక్షల మంది గిగ్ వర్కర్లు లబ్ధి పొందుతారని మంత్రి వివేక్ అంచనా వేశారు. ఈ చట్టంలో ఒక కీలక ప్రతిపాదనగా 2 శాతం సెస్ (పన్ను) ను చేర్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సెస్ భారాన్ని వినియోగదారులు లేదా కంపెనీ యాజమాన్యం భరించాలని బిల్లులో పొందుపరుస్తామని మంత్రి వివరించారు. ఈ నిధిని గిగ్ వర్కర్ల సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత మరియు ఇతర ప్రయోజనాల కోసం వినియోగించనున్నారు. ఈ చర్యతో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించి, వారి ఆర్థిక స్థితిని మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ చట్టం గిగ్ ఎకానమీలో పనిచేస్తున్న వారికి భద్రత, స్థిరత్వాన్ని అందించడంలో ఒక కీలక ముందడుగుగా పరిగణించబడుతుందన్నారు.

# పురపాలక ఎన్నికలు ఎందుకు నిర్వహించట్లేదు?

## ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు.. జూలై 11న విచారణ

**హైదరాబాద్, మహా:** పురపాలక ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో కారణం తెలపాలన్న హైకోర్టు విచారణ వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 నెలల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజన పూర్తిచేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించిన విషయం తెలిసిందే. ఇపుడు మునిసిపల్ ఎన్నికలకు సంబంధించిన కదలిక మొదలైంది.

# ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి


## పదోన్నతులు పొందిన ఇంజనీర్లకు సూచించిన మంత్రి శ్రీ కోమటి రెడ్డి



**హైదరాబాద్, మహా :** రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖను పటిష్ఠ పరిచేందుకు ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. ఆర్ అండ్ బి శాఖ బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి అందుకు అనుగుణంగా పలు కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. గతంలో పెద్ద ఎత్తున ఏ.ఈ, డి.ఈ,ఈ.ఈ,ఎస్.ఈ,సి.ఈ.ఇంజనీర్లకు ప్రమోషన్స్ పోస్టింగ్ ఇస్తూ శాఖ పరమైన నిర్ణయం తీసుకున్న మంత్రి, ఒక్క రోజే 64 మంది డిప్యూటీ ఇంజనీర్లు కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గా ప్రమోషన్ తో పాటు పోస్టింగ్ ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించి ఏ శాఖలో లేని విధంగా ప్రత్యేకంగా రోడ్లు భవనాలు శాఖ లో ప్రమోషన్స్, పోస్టింగ్స్ ఇప్పించానన్నారు. ముఖ్యమంత్రి, తాను ఇంజనీర్లపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ఆ స్థాయిలో ప్రజల మన్ననలు పొందేలా రోడ్లు భవనాలు శాఖ ఇంజనీర్లు పనిచేయాలనీ ఆదేశించారు. రాష్ట్ర ఇన్ఫ్రా డెవలప్మెంట్ లో ఆర్ అండ్ బి కీలకంగా వ్యవహరిస్తున్నందున అధికారులపై గురుతర బాధ్యత ఉందని, మనసు పెట్టి పని చేస్తూ.. డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకురావాలనీ, శాఖ బలోపేతం కోసం ఇంజనీర్లు అత్యంత కీలకంగా పనిచేయాలని సూచించారు. ప్రజల్లో ఆర్ అండ్ బి శాఖకు మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ముగ్గురు సి.ఈ లు ఇంజనీర్ ఇన్ చీఫ్ గా పనిచేశారని,ప్రస్తుతం మహిళా ఈఎన్సీ తిరుమల ఆర్ అండ్ బి శాఖకు హెచ్ఓడి స్థాయిలో సేవలు అందిస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్లకు అందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# పీవీ సేవలు దేశ అభివృద్ధికి మైలురాయి

- విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారు: సీఎం రేవంత్ రెడ్డి
- పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన సీఎం




**హైదరాబాద్, మహా:** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు.

**పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో..**

విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ఉద్ఘాటించారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# తవ్వే కొద్దీ నెంబర్లు!



(మొదటిపేజీ తరువాయి)

అయితే ఇప్పటి వరకూ 2018 నుంచి ఫోన్ ట్యాప్ చేస్తున్న సీడీఆర్‌లు లభించాయి. ట్యాపింగ్ ఆధారాలన్నీ ధ్వంసం చేశామని అనుకున్నారు కానీ.. అధికారిక ట్యాపింగ్ కోసం పంపిన సీడీఆర్‌లు మాత్రం ధ్వంసం చేయలేకపోయారు. ఇదంతా అధికారిక ట్యాపింగ్ గురించే. అనధికారికంగా చేసిన ట్యాపింగ్ విషయంలో మాత్రం వారు ఇప్పటికీ సేఫ్‌గానే ఉన్నారని భావిస్తున్నారు.

**ప్రముఖులపై నిఘా..**

ఈ ట్యాపింగ్ కేసు వ్యవహారం రాష్ట్ర పోలీసులతో తేలదని___సీబీఐకి ఇవ్వాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు . బీజేపీకి ఇస్తే అది కోల్డ్ స్టోరేజీకి వెళ్లినట్లేనని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఇప్పుడు అధికారికంగా అయినా.. మొత్తం మావోయిస్టుల పేరుతో ప్రముఖులపై నిఘా పెట్టినట్లుగా పోలీసులు నిరూపించాల్సి ఉంది.

# హైడ్రా..ఈగల్..
# రేవంత్ తగ్గేదెలే



## పేర్లతోనే హడల్.. ఆచరణలోనూ మోడల్

ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టించిన హైడ్రా
హైడ్రాకు మద్దతుగా.. వ్యతిరేకంగా ఆందోళనలు
మరో సంచలనానికి సిద్ధమవుతున్న ఈగల్
డ్రగ్స్ విక్రయ రాకెట్ పై నిఘా.. కాలేజీలపై ఫోకస్

**హైదరాబాద్, మహా:** తెలంగాణ సర్కార్ అక్రమాలు.. ఆక్రమణలు.. అనర్థాలపై తగ్గేదెలే అంటూ యుద్ధం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకొచ్చిన హైడ్రా అక్రమార్కుల్లో.. ఆక్రమణదారుల్లో ఎంత హడల్ పుట్టించిందో రాష్ట్రమే కాదు దేశమంతా తెలుసు. ఇపుడు ఈగల్ కూడా అదే పద్ధతిలో గద్దలా వాలేందుకు సిద్ధమైంది. ఎంతటివారున్నా.. ఎలాంటి వారున్నా.. తప్పుచేస్తే దండించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీపడరని హైడ్రా, పుష్ప సంఘటనలు నిరూపించాయి. ఇపుడు ఈగల్ తో డ్రగ్స్ గంజాయి వ్యాపారులకు వ్యసనపరులకు దబిడిదిబిడే అని పోలీసువర్గాలు హెచ్చరిస్తున్నాయి.

### ఈగల్ వ్యవస్థ

తెలంగాణ ప్రభుత్వం సుపరిపాలన అందించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటికి వ్యూహాత్మకంగా పేర్లు పెడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, నాలాలు, పార్కులు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను కూల్చివేసేందుకు హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఈ వ్యవస్థ ద్వారా ఇప్పటికే వందల నిర్మాణాలు నేలమట్టం చేశారు. హైడ్రా పేరు చెబితేనే అక్రమ నిర్మాణదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇపుడు హైడ్రా లాంటి మరో కొత్త వ్యవస్థను తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. తెలంగాణను మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చే దిశగా కీలక అడుగు వేసింది. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు పటిష్టమైన 'ఈగల్ వ్యవస్థ'ను ఏర్పాటు చేసింది. ఈగల్ వ్యవస్థ బలంగా వెళ్ళేందుకు సినీ స్టార్లు రామ్ చరణ్, విజయ్ దేవరకొండలను కూడా ప్రారంభానికి ఆహ్వానించారు. ఇక నుంచి రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మినా.. కొనుగోలు చేసినా కఠినంగా శిక్షిస్తామని సీఎం రేవంత్ హెచ్చరించారు. నార్కోటిక్ బ్యూరోను ఇకపై 'ఈగల్'గా పిలుస్తామని.. ఎక్కడ గంజాయి కనిపించినా ఈ ఈగల్ పట్టుకుంటుందన్నారు. ఈ ప్రత్యేక టీంలో శిక్షణ పొందిన గద్దలు ఉంటాయని.. తెలంగాణ భూభాగాన్ని నిత్యం జల్లెడ పడతాయన్నారు. రేవంత్ ఒకసారి హెచ్చరిస్తే దాని ఇంపాక్ట్ మామూలుగా ఉండదు. ప్రధానంగా కాలేజీలపై ఫోకస్ పెట్టారు. యువత చెడు అలవాట్లకు గురవుతున్నా తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్న కాలేజీలపై, స్కూల్ యాజమాన్యాలపై కూడా కఠిన శిక్షలకు రెడీ అవుతున్నారు. డ్రగ్స్ విక్రేతలకు ఏడేళ్ళ జైలుశిక్ష పడుతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### గుబులు పుట్టించిన హైడ్రా

హైదరాబాద్ మహానగరంలోని అక్రమ నిర్మాణాల పై హైడ్రా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. భారీ అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తోంది. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాల చిట్టాను ఒక్కొక్కటిగా విప్పుతూ అక్రమార్కుల గండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. హైడ్రా ఏ రోజు ఎక్కడ కూల్చివేతలు చేస్తుందో తెలియక కబ్జాదారుల్లో గుబులు పుట్టింది. మొదట్లో ఉన్నంత దూకుడు లేకున్నా.. ఇపుడు హైడ్రా భయానికి కొనుగోలు దారులు కూడా చూసి కొంటున్న పరిస్థితి. హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాకు క్రమంగా మద్దతు పెరిగింది. భవిష్యత్ తరాల కోసం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమానికి మద్దతుగా లేఖలు, ర్యాలీలు నిర్వహించడంతో ప్రభుత్వం దీనిని కొనసాగిస్తోంది. ప్రధానంగా చెరువుల పరిరక్షణ లక్ష్యంగా అడుగులు వేస్తోంది.

# మంత్రి సీతక్కపై మావోయిస్టుల ఆగ్రహం

- ఆదివాసీల హక్కుల ఉల్లంఘనపై సీతక్క మౌనాన్ని తప్పపట్టిన మావోలు
- కాంగ్రెస్ తెచ్చిన పెసా, 1/70 చట్టాలను గుర్తు చేసిన మావోయిస్టులు
- జీవో 49ని రద్దు చేయాలని డిమాండ్



**హైదరాబాద్, మహా :** మంత్రి సీతక్కకు మావోయిస్టుల నుంచి తీవ్ర హెచ్చరిక ఎదురైంది. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు భంగం వాటిల్లుతున్నా, మంత్రిగా సీతక్క ఏమాత్రం స్పందించడం లేదని మావోయిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో శుక్రవారం ఒక ప్రకటన విడుదల కావడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అటవీ, పోలీస్ అధికారులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా మంత్రి సీతక్క మౌనంగా ఉండటాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో కాంగ్రెస్ పార్టీయే తీసుకొచ్చిన పెసా, 1/70 చట్టాలను మంత్రిగా సీతక్క విస్మరించారా అంటూ తమ లేఖలో సూటిగా ప్రశ్నించారు. ఆమె గిరిజనుల హక్కుల గురించి మాట్లాడకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు సీతక్క పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

ముఖ్యంగా, ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 49పై మావోయిస్టులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జీవోను అడ్డం పెట్టుకొని కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఈ జీవో వల్ల రాష్ట్రంలోని మూడు జిల్లాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను తీసుకొచ్చారని ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. వివాదాస్పదమైన జీవో నెం. 49ని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని మావోయిస్టులు తమ లేఖలో డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించినట్లు సమాచారం. ఈ లేఖ ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది.

# టెన్త్ సప్లిమెంటరీ రిజల్ట్స్ విడుదల

## 73 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

**హైదరాబాద్, మహా:** టెన్త్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. 73.35 శాతం మంది విద్యార్థులు పాసయ్యారని అధికారులు తెలిపారు. జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరిగిన సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు శుక్రవారం మధ్యాహ్నం అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ రిజల్ట్స్ ను విడుదల చేశారు. సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 42,832 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే పరీక్షలకు 38,741 మంది మాత్రమే హాజరయ్యారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరైన వారిలో 24,415మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు అధికారిక వెబ్ సైట్ లో తమ రోల్ నంబర్ ఎంటర్ చేసి ఫలితాలు చెక్ చేసుకోవచ్చనని సూచించారు.



## మన్నె గోవర్ధన్ రెడ్డి సమక్షంలో
# భారీ చేరికలు

- బీఆర్ఎస్ లో చేరిన బంజారాహిల్స్ యువసైన్యం
- మళ్ళీ కేసీఆర్ సర్కారే.. ఇది తెలంగాణ మాట
- బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి

**మహా :** బిఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ చేరికలు జరిగాయి. బంజారాహిల్స్ డివిజన్ కు చెందిన వందమందికి పైగా యువకులు బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మన్నె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో ప్రజలను మోసగించిందన్నారు. కేసీఆర్ మళ్ళీ సీఎం కావడానికి, అబద్దాల ముఖ్యమంత్రి రేవంత్ ను సాగనంపడానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ లో నెంబర్ వన్ గా చేద్దామని, మీకు ఏ ఇబ్బంది ఉన్నా.. తాను అండగా ఉంటానన్నారు. కేసీఆర్ దేశానికే రోల్ మోడల్ గా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. ఎన్నికలు ఎపుడు జరిగినా.. నాగేందర్ ను చిత్తుచిత్తుగా ఓడిద్దామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ విప్లవ్ కుమార్, కార్పోరేటర్ మన్నె కవితారెడ్డి, యువ నాయకులు పాల్గొన్నారు.

# నాది, నా భార్య ఫోన్ ట్యాప్ అయ్యింది

## ఇందతా గత డీజీపీ మహేందర్‌రెడ్డి పనే

మునుగోడు, దుబ్బాక ఎన్నికలప్పుడే జరిగింది
చేవెళ్ల ఎంపీ కొండా విశేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
ఫోన్ ట్యాప్ కేసులో పోలీసులకు వాంగ్మూలం ఇచ్చిన బీజేపీ నేత



**హైదరాబాద్, మహా:** మునుగోడు, దుబ్బాక ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చట్టవిరుద్ధంగా తన ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పుకొచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో సిట్ అధికారులకు తన వాంగ్మూలం ఇచ్చారు. ఈ క్రమంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్టేట్ మెంట్‌ని సిట్ అధికారులు రికార్డ్ చేశారు. 2023 నవంబర్‌లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ మాట్లాడారు. మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లుగా సిట్ అధికారులు చూపించారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్ మెంట్ ఇచ్చానని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకు వ్యతిరేకత వచ్చిందని.. దాంతో అభద్రత భావంతో తన ఫోన్ ట్యాపింగ్ చేయించారని అన్నారు. తన ఆఫీస్‌లో వారెంట్ లేకుండా వచ్చి కొందరు పోలీస్ అధికారులు దౌర్జన్యం చేసి.. ఫోన్ ట్యాపింగ్ చేశారని వెల్లడించారు.

**గత డీజీపీ మహేందర్‌రెడ్డి పనే..**

గత డీజీపీ మహేందర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో తనతో పాటు తన అనుచరుల మూవ్‌మెంట్‌ని కూడా పసిగట్టారని చెప్పారు. తన స్నేహితుడు బంగారం కొన్న రూ.72 కోట్లను పోలీసులు పట్టుకున్నారని.. అవి తన డబ్బులు అన్నట్లుగా ఫోన్ ట్యాపింగ్ చేసి బెదిరించారని తెలిపారు. తన భూమి అమ్మితే కొన్న వ్యక్తి పైసలు ఇచ్చారని.. అతన్ని కూడా హింసించి రూ.13 కోట్ల ఎలక్టోరల్ బాండ్స్ రాయించారని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. ఈటల రాజేందర్‌కి డబ్బులు ఇచ్చినట్లుగా కేసీఆర్ ప్రభుత్వంలో తనపై నిందలు మోపారని విమర్శించారు. తాను ఈటలకు ఎన్నికల సమయంలో సపోర్ట్ చేశానని.. కానీ డబ్బులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. తన మొబైల్ రికార్డింగ్ ట్యాపింగ్ కాకపోవడంతో లైవ్ ట్యాపింగ్ చేశారని చెప్పుకొచ్చారు. తనతో పాటు తన భార్య సంగీత ఫోన్‌ని సైతం ట్యాపింగ్ చేశారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావుతో పాటు ఈ ట్యాపింగ్‌లో ఇన్వాల్ అయిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక



- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం

**హైదరాబాద్, మహా :** నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# తీహార్ జైలులో చిప్ప కూడు తిన్నా ఇంకా తెలుసుకోలేదా

- కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ టీడీపీ పాఠాలతో పైకొచ్చిన వారే
- చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు లేదు
- కవిత వ్యాఖ్యలపై "బక్కని" ఆగ్రహం
- కుంభకోణాల కుటుంబానికి అంతకన్నా ఏం తెలుస్తుంది
- బిర్యాని, రొయ్యల పులుసుల గురించి కవిత మాట్లాడితే ఏం లాభం..?
- కవిత బిర్యాని స్టోరీపై నిప్పులు చెరిగిన "బక్కని"



**హైదరాబాద్, మహా :** భారత దేశంలో ఒక పరిపాలనా దక్షుడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ కవిత చేసిన వ్యాఖ్యలపై బక్కని నర్సింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలకు దిగడం అవివేకమన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని బక్కని కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం మందిది సోమవారం అన్నట్లు బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతోపాటు అదేవిధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీపెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమన్నారు. "కదలని బొమ్మకు కవితలు చెప్పినా .. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని" ఆ విషయం కవిత విషయంలో రూడీ అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కేసీఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని బక్కని ప్రశ్నించారు.



# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థులు వెబ్ ఆప్షన్లలో ఎలాంటి మార్పు చేసుకోక పోతే మాక్ కౌన్సిలింగ్‌లో కేటాయించిన సీట్లనే ఫైనల్ చేయనున్నారు. మొత్తం 3 ఫేజ్‌లలో ఇంజినీరింగ్ కన్వీనర్ కోటా సీట్ల కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. కౌన్సిలింగ్ జాప్యంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేయడంతో షెడ్యూల్ ను విడుదల చేశారు.

**124 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణ :**

ఎప్‌సెట్ పరీక్షలు ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షలు పూర్తవ్వగా, మే నెల 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలను పూర్తి చేశారు. ఫార్మా, అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా, ఇంజినీరింగ్ విభాగంలో 2.07 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లోని 124 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

# ముఖ్యమంత్రి కాన్వాయ్‌కే కల్తీ డీజిల్

## ఆగిపోయిన కాన్వాయ్‌లోని 19 కార్లు
## బంక్ ను సీజ్ చేసిన అధికారులు



**ఇండోర్, మహా :** మధ్యప్రదేశ్‌లో ఊహించని సంఘటన చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న కాన్వాయ్‌కే కల్తీ డీజిల్ సరఫరా కావడంతో, కాన్వాయ్‌లోని దాదాపు 19 వాహనాలు మార్గమధ్యంలోనే ఆగిపోయాయి. ఈ ఘటనతో అధికారులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు. డీజిల్ ట్యాంకుల్లో నీరు ఉన్నట్లు గుర్తించి విస్తుపోయారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ గురువారం రాత్రి రాట్లాంలో జరిగే ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు రోడ్డు మార్గంలో బయలుదేరారు. ప్రయాణంలో భాగంగా దోసిగావ్ ప్రాంతంలోని ఒక పెట్రోల్ బంక్‌లో కాన్వాయ్‌లోని వాహనాలకు డీజిల్ నింపారు. అక్కడి నుంచి కొద్ది దూరం ప్రయాణించగానే, కాన్వాయ్‌లోని వాహనాలు ఒక్కొక్కటిగా మొరాయించాయి. మొత్తం 19 కార్లు ముందుకు కదలకపోవడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో కాన్వాయ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది వాహనాలను రోడ్డు పక్కకు తరలించాల్సి వచ్చింది. ముఖ్యమంత్రి కాన్వాయ్ ఆగిపోయిందన్న సమాచారం అందుకున్న స్థానిక యంత్రాంగం వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంది. వాహనాలు ఎందుకు ఆగిపోయాయో తెలుసుకునేందుకు తనిఖీలు చేపట్టారు.

ఈ క్రమంలో వాహనాల డీజిల్ ట్యాంకులను తెరిచి చూడగా సిబ్బంది షాక్‌కు గురయ్యారు. ట్యాంకుల్లో డీజిల్‌కు బదులుగా నీరు కనిపించింది. వాహనాల్లో నింపిన ఇంధనాన్ని బయటకు తీసి పరిశీలించగా, అందులో సగానికి పైగా నీరు కలిపినట్లు తేలింది. డీజిల్ కల్తీ జరిగిందని నిర్ధారించుకున్న అధికారులు వెంటనే సంబంధిత పెట్రోల్ బంక్‌పై దృష్టి సారించారు. అధికారులు ఆ పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేయగా అదే సమయంలో అక్కడ డీజిల్ కొట్టించుకున్న ఇతర వాహనదారులు కూడా ఇదే తరహా ఫిర్యాదులు చేశారు. దీంతో కల్తీ జరిగిందని నిర్ధారణ కావడంతో అధికారులు వెంటనే ఆ పెట్రోల్ బంక్‌ను సీజ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రయాణానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇండోర్ నుంచి మరో వాహనశ్రేణిని రప్పించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

EDITORIAL సంపాదకీయం

# రాజ్యాంగమే సర్వోన్నతం

రాజ్యాంగమే సర్వోన్నతం - న్యాయవ్యవస్థపై విమర్శల మధ్య సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి సంచలనంగా మారాయి . "రాజ్యాంగం ఓ పుస్తకం కాదు, అదినిత్య చైతన్య పథ దర్శిని. ప్రధాన అంగాలైన మూడు - శాసనవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థ - అన్నీ రాజ్యాంగ పరిమితులకే లోబడి పనిచేయాలి" అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి గారు స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు, ఇటీవల రాజకీయ నాయకులు – ముఖ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కర్ చేసిన న్యాయవ్యవస్థపై విమర్శల నేపథ్యంలో, మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.






- డాక్టర్. పి. విజయబాబు
సీనియర్ సంపాదకులు

**వివాదాలకు నేపథ్యం: ఉపరాష్ట్రపతి ధన్కర్ వ్యాఖ్యలు**

భారత ఉపరాష్ట్రపతి జగ్దీప్ ధన్కర్, గతంలో కేంద్ర న్యాయమంత్రిగా కూడా పనిచేశారు. ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారి తీసాయి. "న్యాయవ్యవస్థ ఎప్పటికప్పుడు శాసనసభలచే తయారైన చట్టాలను తిరస్కరిస్తోంది. ఇది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే చర్య. న్యాయమూర్తులు ఎన్నికయ్యే వారు కాదు. అయినప్పటికీ, ప్రజాప్రతినిధులు చేసిన చట్టాలను నిలిపివేస్తున్నారు." అంటూ వ్యాఖ్యానించారు. ఆయన అభిప్రాయం ప్రకారం, న్యాయవ్యవస్థకి 'లక్ష్మణ రేఖ' దాటి వెళ్లే హక్కు లేదని, కొన్ని తీర్పులు ప్రజాస్వామ్య వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఉద్దేశం .

**న్యాయవ్యవస్థ ప్రతిస్పందన – రాజ్యాంగ పరిరక్షణలో భాగం**

ఇలాంటి వ్యాఖ్యలకు సమాధానంగా, దేశంలోని వివిధ న్యాయస్థానాల న్యాయమూర్తులు, న్యాయవాదులు స్పందించారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి ఈ విషయాన్ని చర్చిస్తూ, అత్యంత సున్నితంగా,కానీ కచ్చితంగా చెప్పారు: "మూడు శక్తుల మధ్య సమతుల్యం అనేది రాజ్యాంగ నిర్మాణంలో అత్యంత ముఖ్యమైన అంశం. ఎవరూ రాజ్యాంగాన్ని అధిగమించలేరు. న్యాయవ్యవస్థ పని చేసే పద్ధతిని విమర్శించడమంటే, ప్రజల న్యాయంపై నమ్మకాన్ని దెబ్బతీయడమే."

**అలాగే:**

"రాజ్యాంగం అందరికీ ఒకటే. ఇది రాజకీయ నాయకులకు గానీ, న్యాయమూర్తులకు గానీ వేరుగా లేదు. న్యాయవ్యవస్థ బాధ్యతాయుతంగా పనిచేస్తోంది. ప్రజల హక్కులను కాపాడే యంత్రాంగం ఇది."అని వ్యాఖ్యానించారు .

**NJAC బిల్లుపై వివాదం**

ఈ వివాదానికి మూలాలుగా ఒకటి 2015లో సుప్రీం కోర్టు రద్దు చేసిన 'జడ్జీలు నియామక కమిషన్ (NJAC)' చట్టం. దీనిని పార్లమెంటు పాస్ చేసింది కానీ, సుప్రీం కోర్టు రాజ్యాంగ విరుద్ధమని ఖండించింది. అదే సమయంలో రాజకీయ నాయకులు, ప్రధానంగా ధన్కర్ "జడ్జీలు తమకు తాము నియమించుకోవడం రాజ్యాంగం ఉద్దేశించిన పద్ధతి కాదు" అని విమర్శించారు. రాజ్యాంగ పరిధిలో శక్తుల సమతుల్యం ప్రజాస్వామ్యం మూలధనం జస్టిస్ గవాయి వ్యాఖ్యలు దీన్ని పునఃస్మరింపజేశాయి. ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా ఉండాలి. అదే విధంగా, కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థలు పరస్పరం గౌరవం పాటిస్తూ, తమ తమ కర్తవ్యాలలో రాజ్యాంగాన్ని కేంద్రంగా ఉంచుకోవాలి.

ఈ సందర్భంలో జస్టిస్ గవాయి వ్యాఖ్యలు కేవలం స్పందన మాత్రమే కాదు, దేశ ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలుస్తున్న రాజ్యాంగాన్ని కాపాడే జవాబుదారి స్వరం. న్యాయవ్యవస్థపై జరిగే విమర్శలు, మౌలిక హక్కులపై వచ్చే బెదిరింపుల మధ్య – ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడానికి, న్యాయ వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా పని చేస్తూ, సత్యాన్ని చెప్పడం అవసరం. "రాజ్యాంగమే పరిపూర్ణ ఆధిపత్యం – అదే నిజమైన భారత ప్రజాస్వామ్యం" అనే సందేశం,ఈ విషయంలో జస్టిస్ గవాయి స్వరం స్పష్టంగా ప్రతిధ్వనిస్తోంది.

**ప్రభుత్వ వ్యవస్థల పాత్రలు - ఓ పరస్పర సమతుల్యం**

రాజ్యాంగంలోని విభజన సూత్రం ప్రకారం శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు వేర్వేరుగా ఉండేలా ఏర్పాటైంది. కానీ వాటన్నింటినీ ఒకే దారిలో నడిపించే శక్తి రాజ్యాంగానిది. "మూడు విభాగాలూ వారి బాధ్యతలను నిర్వర్తించేటప్పుడు రాజ్యాంగాన్ని గౌరవించాలి. తమ అధికారాల పరిమితిని అర్థం చేసుకుని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలి," అని జస్టిస్ గవాయి హితవు పలికారు.


**న్యాయవ్యవస్థపై అసత్య ప్రచారాలు**

ఇటీవల న్యాయవ్యవస్థపై జరుగుతున్న విమర్శలు, తప్పుడు ప్రచారాలను ప్రస్తావిస్తూ , "న్యాయవ్యవస్థ అనేది ఎల్లప్పుడూ ప్రజల హక్కుల రక్షణ కోసం నిలబడే ఒక స్థంభం. దీన్ని బలహీనపరచే ప్రయత్నాలు దేశ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది."అన్నారు . జస్టిస్ గవాయి స్పష్టం చేసినట్టు రాజ్యాంగం కేవలం న్యాయ పాఠశాలల కోసం రూపొందించిన పుస్తకం కాదు. ఇది ప్రతి ఒక్క భారత పౌరుని జీవన విధానాన్ని, హక్కులను, విధులను స్పష్టంగా నిర్దేశించే ధర్మగ్రంథం లాంటిది. శాసనసభలు చట్టాలు చేయగలవు కానీ అవి రాజ్యాంగాన్ని విస్మరించలేవు. కార్యనిర్వాహకులు పాలన కొనసాగించగలవు కానీ రాజ్యాంగ విరుద్ధంగా కాదు. కోర్టులు తీర్పులు ఇవ్వగలవు కానీ రాజ్యాంగ ఆవరణను అధిగమించలేవు.

**ప్రజల భరోసా నిలయంగా న్యాయస్థానం**

"న్యాయవ్యవస్థ అంటే ప్రజల ఆశలు, నమ్మకాలకు నిలయంగా ఉండాలి. ప్రతి పౌరుడికీ న్యాయం అందించాలన్నదే న్యాయస్థానాల లక్ష్యం. న్యాయ పరిపాలనలో పారదర్శకత, వేగం, బాధ్యత అవసరం. అదే ప్రజాస్వామ్య బలం," అని జస్టిస్ గవాయి గుర్తుచేశారు. ఈ రోజుల్లో రాజకీయ ప్రభావాలు, అధికార దుర్వినియోగం వంటి ఘటనలు పెరిగిన నేపథ్యంలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలు సమయోచితంగా,సముచితంగా ,సందర్భోచితంగా నిలిచాయి. ప్రజాస్వామ్యం బలపడాలంటే మూడు విభాగాలూ తమ తమ పరిధిలో బాధ్యతతో వ్యవహరించాలి. రాజ్యాంగం పట్ల నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం మరింత బలంగా గుర్తు చేశారు.

# అపర చాణక్యుడు.. పీవీ



తెలంగాణ నుండి ప్రధాని పీఠం అధిష్టించిన అతిరథుడు.. ఒకే ఒక్కడు పాములపర్తి వెంకట నరసింహారావు. దక్షిణాది నుంచి ప్రధాని పగ్గాలు చేపట్టిన తొలి నాయకుడు... దివాలా అంచున కొట్టుమిట్టాడుతున్న దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మహామేధావి... ఐదేళ్లపాటు మైనారిటీ ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపిన అపర చాణక్యుడు.. 9 భారతీయ భాషలతో పాటు 8 విదేశీ భాషలను అనర్గళంగా మాట్లాడిన బహుభాషా కోవిదుడు. స్వాతంత్ర్యోద్యమకారుడు, రాజనీతిజ్ఞుడు, మృదుస్వభావి, కవి.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో ఘనతలను, కీర్తిప్రతిష్టలను సొంతం చేసుకున్న అచ్చమైన తెలుగుతేజం పీవీ. నేడు పీవీ జయంతి.

## దూకుడే నైజం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28న రుక్నాబాయి-సీతారామారావు దంపతులకు పీవీ నరసింహారావు జన్మించారు. దాదాపు మూడేళ్ల వయసులో కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరకు చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మ ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటి నుంచి పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో పీవీ ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో డిగ్రీ చదివే రోజుల్లోనే అంటే 1938లో హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో చేరి నిజాం ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ వందేమాతరం గేయాన్ని పాడారు. దీంతో ఓయూ నుంచి ఆయనను బహిష్కరించడంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేరి నాగపూర్‌లోనే అతని ఇంట్లో ఉంటూ 1940 నుంచి 1944 వరకు ఎల్ఎల్‌బీ చదివారు. స్వామీ రామానందతీర్థ, బూర్గుల రామకృష్ణారావు అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమంలో, హైదరాబాద్ విముక్తి పోరాటంలో పీవీ పాల్గొన్నారు. బూర్గుల శిష్యుడిగా కాంగ్రెస్ పార్టీలో చేరి అప్పటి యువ కాంగ్రెస్ నాయకులు మర్రి చెన్నారెడ్డి, శంకరరావు చవాన్, వీరేంద్ర పాటిల్‌లతో కలిసి పనిచేశారు. 1951లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో సభ్యుడిగా స్థానం పొందారు.

## రాష్ట్ర రాజకీయాల్లో...

1957లో మంథని నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఇదే నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎన్నికయ్యారు. 1962లో తొలిసారి మంత్రి అయ్యారు. 1962 నుంచి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రిగా, 1964 నుంచి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించారు.

## సొంత వర్గం లేకున్నా సీఎం పగ్గాలు

కుల ప్రాబల్యం, పార్టీ అంతర్గత వర్గాల ప్రాబల్యం అధికంగా నడిచిన నాటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పీవీది ప్రత్యేక స్థానం. హంగూ ఆర్భాటాలు లేకుండా ఒదిగి ఉండే లక్షణం ఆయనది. తనకంటూ ఒక వర్గం లేదు. బ్రాహ్మణుడైన ఆయనకు కులపరంగా బలమైన రాజకీయ స్థానం లేనట్లే. పార్టీలో అత్యున్నత స్థాయిలో తనను అభిమానించే వ్యక్తులు లేకున్నా పీవీ రాష్ట్ర రాజకీయాల్లో అత్యున్నత స్థాయికి ఎదిగారు. 1969 నాటి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అనంతరం తెలంగాణ ప్రజల సెంటిమెంట్‌ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ నేతను సీఎంగా ఎంపిక చెయ్యడం అనివార్యమైంది. దీంతో వివాదాల జోలికి పోని వ్యక్తిత్వం, పార్టీలో ఏ వర్గానికీ చెందని ఆయన రాజకీయ నేపథ్యం 1971 సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి పదవిని సాధించిపెట్టాయి. ముఖ్యమంత్రిగా పీవీ రికార్డు ఘనమైనదేమీ కాదు. పీఠం ఎక్కీ ఎక్కగానే పార్టీలో అసమ్మతి తలెత్తింది. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ, హైదరాబాద్ మధ్య తిరగడంతోనే సరిపోయేది. ఆ సమయంలోనే ముల్కీ నిబంధనలపై సుప్రీంకోర్టు తీర్పుతో ఆందోళన చెందిన కోస్తా, రాయలసీమ నాయకులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోరుతూ జై ఆంధ్ర ఉద్యమం చేపట్టారు. పీవీని తెలంగాణ నాయకుల పక్షపాతిగా ఆంధ్ర, రాయలసీమ నాయకులు ఆరోపించారు. ఉద్యమంలో భాగంగా ఆ ప్రాంత మంత్రుల్లో చాలా మంది రాజీనామా చేశారు. దీంతో 1973 జనవరి 8న కొత్త వారితో పీవీ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేశారు. కానీ ఆ మర్నాడే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి శాసనసభను సుప్తచేతనావస్థలో ఉంచి రాష్ట్రపతి పాలన విధించింది. అలా పీవీ ముఖ్యమంత్రి పదవి ముగిసింది.

## ఎంపీ నుంచి ప్రధాని వరకు...

పీవీ 1977లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రెండుసార్లు హన్మకొండ నుంచి మరో రెండు పర్యాయాలు మహారాష్ట్రలోని రాంటెక్ నుంచి, 1991లో ఏపీలోని నంద్యాల నుంచి, 1998లో ఒడిశాలోని బ్రహ్మపూర్ నుంచి ఆయన ఎంపీగా గెలిచారు. 1980–1989 మధ్య కేంద్రంలో హోం, విదేశాంగ, మానవ వనరుల అభివృద్ధి శాఖలను ఆయన చేపట్టారు. అయితే ఆయన్ను ప్రధాని పదవి అనుకోకుండా వరించింది. 1991 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చెయ్యకుండా దాదాపుగా రాజకీయ సన్యాసం తీసుకున్నారు. కానీ ఆ సమయంలో రాజీవ్ గాంధీ హత్య కారణంగా కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోదగ్గ నాయకుడు లేకుండా పోయాడు. ఆ సమయంలో తనకంటూ ప్రత్యేక గ్రూపు లేని, పీవీ అందరికీ ఆమోదయోగ్యుడుగా కనిపించడంతో ఆయన్ను ప్రధానిగా ఎంపిక చేసింది. అయితే అప్పటికి ఆయన ఎంపీ కాకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం నుంచి 1991 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన గంగుల ప్రతాపరెడ్డి చేత కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేయించి అక్కడి ఉప ఎన్నికలో పీవీని నిలిపింది. అలా పీవీ ఆ ఎన్నికలో గెలిచారు. తన ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ లేకపోయినా రాజనీతిజ్ఞతతో వ్యవహరించి ఐదేళ్ల పరిపాలనా కాలాన్ని పూర్తిచేసుకున్నారు. ప్రధాని పగ్గాలు చేపట్టిన వెంటనే 'లైసెన్స్ రాజ్'కు తెరదించి దేశాన్ని ఆర్థిక సంస్కరణల బాటలో పరుగెత్తించారు.

**((జూన్ 28న పీవీ జయంతి సందర్భంగా)**



# లెబనాన్‌పై ఇజ్రాయెల్‌పై దాడి

ఇరాన్‌తో యుద్ధాన్ని ఆపేసిన ఇజ్రాయెల్ ఇప్పుడు గాజా, లెబనాన్‌లపై విరుచుకుపడుతోంది. ఇరాన్ ప్రేరేపిత మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లాకు ఆయువు పట్టుగా ఉన్న దక్షిణ లెబనాన్‌పై భీకర దాడులు చేస్తోంది. శుక్రవారం ఉదయం మౌంట్ షకీఫ్ ప్రాంతంలోని నబాతియే నగరం సమీపంలో ఉన్న అల్ ఫౌకా, ఇక్లిమ్ అల్ తుఫా పర్వతాలపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు బంకర్ బస్టర్ బాంబులతో దాడికి పాల్పడ్డాయి. ఈ పర్వతాల కింద ఉన్న హిజ్బుల్లా రహస్య స్థావరం గతంలో ఇజ్రాయెల్ దాడుల్లో దెబ్బతింది. అయితే దాన్ని తిరిగి నిర్మిస్తున్నారనే సమాచారం అందడం వల్లే దాడి చేశామని ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకటించింది. హిజ్బుల్లా ఉగ్రవాద కార్యకలాపాలను అడ్డుకొని తీరుతామని తేల్చి చెప్పింది. ఆ పర్వతాలపై జరిపిన దాడుల్లో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. ఆ వెంటనే నబాతియే నగరంలోని ఓ భారీ అపార్ట్‌మెంట్‌పైనా ఇజ్రాయెల్ వాయుసేన దాడి చేసింది. దీంతో ఆ భవనంలోని పైఅంతస్తులో నివసిస్తున్న ఓ మహిళ చనిపోగా, 11 మందికి గాయాలయ్యాయి. దక్షిణ లెబనాన్‌లోని అనేక ప్రాంతాల్లో ఇజ్రాయెల్ నిఘా డ్రోన్‌లు ఎగురుతున్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

## దాడిని ఖండించిన లెబనాన్ అధ్యక్షుడు, ప్రధానమంత్రి

ఇజ్రాయెల్ దాడులను లెబనాన్ అధ్యక్షుడు, ప్రధానమంత్రి తీవ్రంగా ఖండించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించిందని వారు పేర్కొన్నారు. ఈ దాడిపై హిజ్బుల్లా వైపు నుంచి తాజా ప్రకటనేదీ వెలువడలేదు. గురువారం రోజు హిజ్బుల్లా డిప్యూటీ చీఫ్ షేక్ నయీమ్ ఖాసిమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. లెబనాన్ ఎవరి ఒత్తిడికీ లోనవదని, ఇజ్రాయెలీ ఆక్రమణను అంగీకరించదని స్పష్టంగా చేశారు. ఇది తమ దేశమని, దీని కోసం పోరాడతామని తేల్చి చెప్పారు. గతేడాది నవంబర్ 27న ఇజ్రాయెల్ - హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అయినా లెబనాన్‌పై ఇజ్రాయెల్ తరుచుగా దాడులు చేస్తూనే ఉంది. గురువారం జరిపిన దాడుల్లోనూ ఇద్దరు చనిపోయారు. దీంతో దక్షిణ లెబనాన్‌లో మళ్లీ ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

## మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో జాప్యమెందుకు

**ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు**

పిటిషన్ దాఖలు చేసిన నిర్మల్ వాసి

**హైదరాబాద్, మహా :** పురపాలక ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిర్మల్‌కు చెందిన ఎస్.రాజేందర్ అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. నిర్మల్ పురపాలక ఎన్నికలు సకాలంలో నిర్వహించడం లేదని, మార్చి 25వ తేదీనే పురపాలక గడువు ముగిసినా ఎన్నికలు నిర్వహించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. సకాలంలో ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదో కారణం తెలపాలన్న హైకోర్టు, విచారణను వచ్చే నెల 11వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ హైకోర్టులో స్థానిక సంస్థల ఎన్నికలపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన తుది తీర్పును ఈ నెల 25న న్యాయస్థానం వెలువరించింది. గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 నెలల్లో నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజన పూర్తిచేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పురపాలక ఎన్నికలకు సంబంధించిన పిటిషన్ దాఖలవడం గమనార్హం.




## కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి

- ముందస్తు అరెస్టులు- ప్రభుత్వానికి మంచిది కాదు
- సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్

**రాజేంద్రనగర్ మహా :** గ్రామపంచాయతీ వర్కర్స్ తో చలో కమిషనర్ రేట్ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్‌ను శుక్రవారం హౌస్ అరెస్టు చేశారు. గ్రామ పంచాయతీ వర్కర్లకు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదు. గ్రామాలను శుభ్రం చేస్తున్నటువంటి కార్మికులపై ఎందుకు ఇంత కఠినమైన వివక్ష అని జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పేద కార్మికులకు ఐదు నెలల నుంచి వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందికి గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగానే వ్యవహరిస్తుంది. గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే ఐదు నెలల వేతనాలు చెల్లించకుంటే లేకుంటే ఎక్కడికక్కడ గ్రామాలో మురికి కుంటలుగా మారుతాయి రాష్ట్ర ప్రభుత్వం ఇలా జరగకుండా చూడాలంటే కార్మికులకు వేతనం వెంటనే విడుదల చేయాలి. అరెస్టులు చేసి తప్పించుకోవడం ప్రభుత్వ లక్షణం కాదు. కార్మికుల వేతనాలు చెల్లించకపోతే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్మికుల సమ్మె కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం

- 1,00,000లక్ష రూపాయల విరాళం అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి
- లింగందాన గ్రామస్తులకు అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి



**షాద్ నగర్, మహా:** కేశంపేట మండలంలోని లింగం దాన గ్రామంలో నూతనంగా నిర్మించ తలచిన పోచమ్మ గుడి నిర్మాణానికి లింగందాన గ్రామస్థుల కోరిక మేరకు పోచమ్మ ఆలయ నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయల విరాళాన్ని లింగందాన గ్రామస్తులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమం లో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పాపిరెడ్డి గూడ మాజీ ఎంపిటిసి రాంచందర్, లింగందన గ్రామస్థులు క్రిష్ణయ్య, రామస్వామి,జంగయ్య ఇస్తారి, బాలయ్య, మల్లేష్,నాగ రాజు,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు..

# ఆమనగల్లు మార్కెట్‌లో ప్రోటోకాల్ రగడ

- డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ కు ఆహ్వానం లేదు
- కల్వకుర్తి ఎమ్మెల్యే కొత్త వరవడికి తెర తీశారు
- శిలాఫలకం ముందు కూర్చొని బిఆర్ఎస్ ధర్నా
- మార్కెటింగ్ శాఖ అధికారులపై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు
- మార్కెట్ కమిటీ దుకాణ సముదాయాల ప్రారంభం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తకు ఆహ్వానం లేదని, బిఆర్ఎస్ నాయకులు, చైర్మన్ తో కలిసి మార్కెట్ కమిటీ శిలాఫలకం ముందు కూర్చొని ధర్నా చేపట్టారు. మార్కెటింగ్ శాఖ అధికారులపై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. కల్వకుర్తిలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి కొత్త సంస్కృతికి తెర లేపుతున్నారని బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా కొత్త సంస్కృతికి తెర లేపుతున్నారని, అధికారిక కార్యక్రమాన్ని సైతం.. కాంగ్రెస్ పార్టీ సమావేశంగా మార్చి రైతులతో ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులను అవమాన పరిచారని, ప్రోటోకాల్ పక్కనపెట్టి శిలాఫలకంలో పేరు లేకుండా.. ఆహ్వానించకుండా.. తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మున్సిపాలిటీ బిఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.

**మార్కెట్ కమిటీ దుకాణ సముదాయాల ప్రారంభం...**

శుక్రవారం ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎనిమిది కమర్షియల్ దుకాణ సముదాయాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, ఆమనగల్లు మార్కెట్ కమిటీ సభ్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి ప్రారంభించడం జరిగింది.

**చైర్మన్ ను అవమానపరిచిన మార్కెట్ కమిటీ అధికారులు**

ఈ కార్యక్రమానికి డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గా ఉన్న తనను ఆహ్వానించకుండా శిలా ఫలకంలో పేరు లేకుండా ప్రోటోకాల్ పాటించలేదని వారు ఆరోపించారు. తనను ఆహ్వానించకపోవడం మార్కెట్ కమిటీ పాలకవర్గం.. ఎమ్మెల్యే నారాయణరెడ్డి అవివేకానికి నిదర్శనం అని వారన్నారు. గత



బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్న నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహరించకుండా, అప్పటి బిజెపి మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్ల పేర్లను శిలాఫలకంలో పెట్టించి గౌరవించారని, ప్రస్తుతం అలా జరగడం లేదని వారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, ఆమనగల్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 65 లక్షలతో 8 కమర్షియల్ దుకాణ సముదాయ నిర్మాణానికి అప్పటి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లు, 2023 ఆగస్టు నెలలో శంకుస్థాపన చేశారని వారు గుర్తు చేశారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో ఎటువంటి ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు జరిగినా ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులకు గౌరవం లభించడం లేదని, ఎమ్మెల్యే ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని, కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లాగా.. ప్రోటోకాల్ కు విరుద్ధంగా కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి సంస్కృతి మరల కొనసాగితే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ కు ప్రోటోకాల్ విషయమై ఫిర్యాదు చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. అదేవిధంగా సన్న రకం వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న రూ, 500 బోనస్ ఇంతవరకు రైతుల ఖాతాలో జమ చేయడం లేదని వారు ఆరోపించారు. రైతులకు బకాయి పడ్డ రైతు భరోసాను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అరకొరగా ఎకరా నుండి ఐదు ఎకరాల వరకు రైతు భరోసా సాయం చేస్తూ సంబరాలు చేసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ప్రతి ఎకరాకు రైతులకు బాకీ పడ్డ రూపాయలు 19 వేలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, బిఆర్ఎస్ పార్టీ ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రమేష్‌నాయక్, వడ్డే వెంకటేష్, సైదులు గౌడ్, సయ్యద్ ఖలీల్, శ్రీను నాయక్, గుత్తి బాలస్వామి, ఎనుమల రమేష్, పరమేష్, భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసుల కృష్ణయ్య, మహేష్ గణేష్, సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ సొసైటీలో అక్రమ నిర్మాణాలు

ఓసారి కూల్చివేతలు జరిగిన అధికారుల అండదండలతో జోరందుకున్న అక్రమ నిర్మాణాలు

**రాజేంద్రనగర్, మహా :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ సొసైటీ లో గతంలో అక్రమ నిర్మాణాలను రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు గిడ్డంగులను కూల్చివేశారు. ఓ ప్రజా ప్రతినిధి ఆశీస్సులతో అధికారుల నిర్మాణదారుల మధ్య సంధిని ఏర్పాటు చేసినట్టు స్థానికుల ఆరోపణలు. కూల్చి వేసిన అధికారుల అండదండలతో భారీ గిడ్డంగుల పనులు చక చక సాగిపోతున్నాయి. ఒక్కసారిగా ఆగిపోయిన పనులు మళ్ళీ జోరందుకున్నాయి. సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతల ముందు అక్రమ నిర్మాణాలుగా పరిగణించారు. కోకో కొల్లలుగా ఉన్న అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టి నామమాత్రంనిర్మాణాలను కూల్చివేశారు. కూల్చివేసిన నిర్మాణాలను పునర్నిర్మిస్తు పెయింటింగ్లు వేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులకు సమాచారం అందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటుపక్కకు రాలేకపోవడానికి ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయని స్థానికులు వాపోయ్యారు. పేదవాళ్లు గుడిసెలు వేసుకున్న అధికారులు కూల్చివేస్తురు. బడా బాబులు పేరు ఊరు లేని కంపెనీలను స్థాపిస్తూ పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా



వీటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోరు. ఇందిరా గాంధీ సొసైటీలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. అనుమతులు లేకున్నా ఊరు పేరు లేని పరిశ్రమలను స్థాపిస్తున్నారు. హై టెన్షన్ వైర్ల కింద నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం దేనికి నిదర్శనంటు స్థానికులు మండిపడుతున్నారు. ఈ తతంగాన్ని ఇంతటితో ఆపి అక్రమ నిర్మాణాలను గిడ్డంగులను నేలమట్టం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ మహాసభను జయప్రదం చేయాలి

**రంగారెడ్డి ఇంచార్జ్ యాదగిరి మాదిగ**

**రాజేంద్రనగర్,మ హా ;** ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి. ప్రతి బస్తి నుండి మాదిగలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేల కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రేమావతి పేట్ గ్రామములో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాదగిరి మాదిగ పాల్గొన్నారు. మాట్లాడుతూ మాదిగలమని చెప్పుకునేందుకు బాధపడ్డ స్థాయి నుండి మాదిగలమని చెప్పుకొనే గొప్ప స్థాయికి రావడానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమేనన్నారు. ముప్పైఏండ్ల పోరాటంలో అనేక ఇబ్బందులు, అణచివేతలు,నిర్బంధాలు, అరెస్టులు,జైలు జీవితాలు భరించి జాతికి న్యాయం కోసం అలుపెరుగని పోరాటంతో అంటరాని మాదిగ జాతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన



చరిత్ర మంద కృష్ణ మాదిగదే అన్నారు.


**ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీల నియమాకం**

ఎమ్మార్పీఎస్ ప్రేమావతి పేట్ గ్రామ అధ్యక్షులు ఎడ్లకాడి చంద్ర శేకర్ ,ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీహరి, ఉపాధ్యక్షులు కాసారం మహేష్, మంగలారం బాబురావు ,కోశాధికారి కవ్వగూడెం గౌతమ్, ఆర్గనైజర్ కవ్వగూడెం జనార్దన్,,జాయింట్ సెక్రటరీలు జి.అక్షయ్,ఎ.సూర్య అంకిత్, సభ్యులుగా గోల్కొండ ద్వారకేష్,బండారి వికాస్,దాసరి ప్రేమ్ సాగర్,గొల్లపల్లి అనిరుద్ ,ఎరుకలి నర్సింగ్ రావు ,గడ్డం హరి లను నియమించారు.

## వర్షా కాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి
- చేవెళ్ల నియోజవర్గం బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** వర్షాకాలంలోసీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చేవెళ్ల నియోజవర్గం బీఆర్ఎస్ మాజీ అసెంబ్లీ ఇంచార్జ్ దేశముల ఆంజనేయులు తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందువల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఇళ్ల ముందు వర్షపు నీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలని తెలిపారు. వర్షపు నీరు నిలువ ఉండడం వల్ల దోమలు స్వైరవిహారం చేస్తాయని, దోమల ద్వారా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, బోదకాలు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని ప్రజలకు తెలిపారు.



## అర్హులైన నిరుపేదలకు దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**కాటారం, మహా :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలీం కో సంస్థ ద్వారా అందిస్తున్న దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, ఇతర ఉపకరణాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దివ్యాన్గులకు అవసరమైన ఉపకరణాలను అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దివ్యాంగుల సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. మహదేవ్ పూర్ మండలంలో సుమారు 200మంది దివ్యాంగులను గుర్తించడం జరిగిందని వారిలో మొదటి విడతలో 50 మంది దివ్యాంగులకు వివిధ రకాలైన బ్యాటరీ ట్రై సైకిళ్ళు, సాధారణ ట్రై సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, స్టాండ్ లు వారి వారి వైకల్యాన్ని బట్టి అందిస్తున్నామన్నారు.



ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అతి త్వరలోనూతన పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి ఒకొక్క హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. అనంతరం మహదేవ్ పూర్ మండలానికి చెందిన 89 మంది లబ్ధిదారులకు సుమారు 90 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డా బి.ఆర్అంబేద్కర్ చిల్డ్రన్ పార్క్ ను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్ అయిత ప్రకాష్‌రెడ్డి, కూడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లతో కలిసి ప్రారంబించారు.

## సీజనల్ వ్యాధులతో జర భద్రం..

**జిల్లా ఉపవైద్యాధికారి డా.విజయలక్ష్మి**

**షాద్‌నగర్, మహా:** వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.విజయ లక్ష్మి అన్నారు. మండల ప్రత్యేక అధికారి రామారావు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నివారణ, వనమహోత్సవం, వ్యవసాయ శాఖ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.... దోమల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, కాబట్టి జనం తలనొప్పి, జ్వరం, ఒంటి నొప్పుల వంటివి ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్




శాఖ గ్రామీణ ప్రాంతాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్రామాలలో మురికి నీరు నిలవకుండా, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్య పారిశుభ్ర కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బన్సీలాల్ మాట్లాడుతూ.... గ్రామ కార్యదర్శులు దోమల నివారణలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ రాఘవేందర్, వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా పూరి జగన్నాథ రథయాత్ర

**షాద్ నగర్, మహా:** షాద్ నగర్ పట్టణం లో ఆర్టీసీ కాలనీలో జరుగుతున్న పూరి జగన్నాథ యాత్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అదేవిదంగా జగన్నాథ్ స్వామి రథ చక్రాలకు పూజలు నిర్వహించి జగన్నాథ రథ యాత్రలో పాల్గొన్నారు.మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ కౌన్సిలర్ వెంకట్ రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు, మాజీ సర్పంచ్ యరం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్ బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి,దినేష్ సాగర్,కాట సుధీర్, మధు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఆస్పత్రికి సౌకర్యాలు కల్పించాలి

**మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ**

**రంగారెడ్డి జిల్లా మహా:** ఎలిమినేడు ప్రభుత్వ హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రిలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మంకాల విజయమ్మ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్పత్రికి మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు వైద్యం కోస ప్రతిరోజు 70 మంది రోగులు ఎలిమినేడు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు. తుర్కగూడ, కప్పపహాడ్, ఎలిమినేడు, మాదాపురం, జబ్బర్ గూడ, పోచారం గ్రామాల నుంచి వస్తున్నారని తెలిపారు. కానీ వచ్చే రోగులకు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి సరిపడా సిబ్బంది ఉన్న అటెండర్ లేరన్నారు. వెంటనే ఎలిమినేడు ఆసుపత్రికి అటెండర్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. కనుక పేదల కోసం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలకు సౌకర్యాలు పెంచి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి దేవరకొండ ఇందిరా పాల్గొనడం జరిగింది.

## వస్తున్నాయ్ వస్తున్నాయి జగన్నాథ రథ చక్రాలు..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

మాజీ ఎమ్మెల్యే "చౌలపల్లి ప్రతాప్ రెడ్డి" తో కలిసి జగన్నాథుడికి ప్రత్యేక పూజలు

**షాద్ నగర్, మహా:** భక్తులను రక్షించడానికి .. మనలో మంచితనం పెంచడానికి విష భావాలు తొలిగించడానికి వస్తున్నాయ్.. వస్తున్నాయి జగన్నాథ రథ చక్రాలు.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 8వ వార్డు ఆర్టీసీ కాలనీలో గల పూరి జగన్నాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని దర్శించుకున్న అనంతరం స్వామి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. జగన్నాథ స్వామి రథచక్రాలతో ఈ నియోజకవర్గ ప్రజలు ఎల్లకాలం సుభిక్షంగా ఉండాలని కోరారు. రైతులు కర్షక కార్మికులు అన్ని వర్గాలు ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. పూరి జగన్నాథుడి ఉత్సవాలు పట్టణంలో ప్రతి ఏటా జరపడం ఎంతో గొప్ప విషయమని నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పూరి జగన్నాథుని ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి దర్శించుకునే భాగ్యం లేని ఎంతోమంది నిరుపేద భక్తులు ఇతరులకు ఇక్కడ జరుగుతున్న వేడుకలు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు పేర్కొన్నారు.

**కదిలాయ్ జగన్నాథుడి రథచక్రాలు..**

పూరి జగన్నాథుడు ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రలతో కలిసి రథాలపై ఊరేగింపుగా వెళ్లే ఉత్సవం. జగన్నాథ రథయాత్ర అనేది జగన్నాథస్వామికి చేసే ప్రసిద్ధమైన ఉత్సవం. ఈ యాత్రలో



జగన్నాథస్వామితో పాటు ఆయన అన్న బలభద్రుని, చెల్లెలు సుభద్రాదేవిని కూడా పూజించి, ఊరేగిస్తారు .ఈ ఉత్సవం ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ విధియ రోజున ప్రారంభమై పట్టణంలో పలు పురవీధులలో సాగుతుంది. ఈ ఊరేగింపు కోసం విగ్రహాలను గర్భగుడిలో నుంచి బయటకు తీసుకొచ్చి రథయాత్రగా తీసుకెళ్తారు. ఆ తరువాత సుభద్ర , బలబద్ర సమేత జగన్నాథుని ఉత్సవ మూర్తులు బహుదా యాత్ర పేరిట తిరిగి పూరీ ఆలయానికి చేరటంతో ముగుస్తుంది. ఒరిస్సాలో అయితే ఇది 12 రోజులు పాటు జరిగే ఉత్సవం .ఈ యాత్రకి రెండు నెలలముందు నించే దీనికి సంబంధించిన ఏర్పాట్లు మొదలవుతాయి. పూరీలో జగన్నాథుని ఉత్సవ ప్రజా ఊరేగింపు సందర్భంగా, లక్షలాది మంది భక్తులు రథంలో జగన్నాథుడిని చూడటానికి పూరీని సందర్శిస్తారు.ఈ ఉత్సవం మాదిరిగానే ప్రపంచంలోని చాలా జగన్నాథ ఆలయాల్లో కూడా రథయాత్ర చేస్తుంటారు..



## పూరీ జగన్నాథ స్వామిని దర్శించుకున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రమాదేవి దంపతులు

**షాద్ నగర్, మహా:** ఈరోజు ఒడిశా రాష్ట్రంలోని పూరి జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా జగన్నాథుని దర్శించుకున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, రమాదేవి దంపతులు. ఈ సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలపై ఆ జగన్నాథుని కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించినట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# నా ఫోన్ కూడా ట్యాప్ చేశారు

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

- బీఆర్ఎస్‌ది అవినీతి, కుటుంబ పాలన
- తల తిక్క పనుల వల్లే ఆ పార్టీ కుప్పకూలింది
- కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు కూడా బీజేపీకి లేదు
- ఆదిలాబాద్‌ను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే నా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు ఇతర అంశాల్లో కూడా కేసీఆర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందనే పూర్తి విశ్వాసం ఉందనీ మంత్రి జూపల్లి అన్నారు. పరిపాలన ద్వారా ఉమ్మడి జిల్లాలో కచ్చితంగా మార్పులు తెస్తామన్నారు. నాయకుల మధ్య విభేదాలు ఉంటే.. వాటిని తొలగించేందుకు కృషి చేస్తామన్నారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు.

**ఆ హక్కు బీజేపీకి లేదు..**

తెలంగాణకు బీజేపీ చేసిందేమి లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆనాడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు రాష్ట్రాలను ఇచ్చి రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వలేదని, ఈనాడు కూడా నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తుందన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తూ.. తెలంగాణకు మొండి చేయి చూపుతున్నారని, తెలంగాణలోని ఏ ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసి, తెలంగాణ బిడ్డల ప్రాణ త్యాగాలను చూసి మానవీయ కోణంలో సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. అయితే కొట్లాడి సాధించుకున్న తెలంగాణను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. అవినీతి, నిర్బంధ, కుటుంబ, అప్రజాస్వామిక పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రం అప్పులకుప్పగా మారిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారు. ఎమ్మెల్సీ దండె విఠల్, కాంగ్రెస్ నేతలు కంది శ్రీనివాసరెడ్డి, ఆడె గజేందర్, శ్యాం నాయక్, భోజారెడ్డి, గణేష్ రెడ్డి, తదితర నేతలు పాల్గొన్నారు.




## జీవితం చాలా విలువైంది..
# నాశనం చేసుకోవద్దు

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు
- పోలీసు శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ సక్సెస్



**ఆదిలాబాద్, మహా** జీవితం ఎంతో విలువైందని, మత్తు పదార్థాలను అలవాటు చేసుకుని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు అన్నారు. పొలిసు శాఖా ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యాంటి డ్రగ్ వీక్ లో భాగంగా రన్ ఫర్ హోప్ నినాదంతో కార్యక్రమాన్ని నిర్వహించగా... దాదాపు నాలుగు వేల మంది యువత, విద్యార్థులు పాల్గొన్నారు. దీంతో మైదాన ప్రాంగణం కిక్కిరిసి కనిపించింది. ముందుగా నో డ్రగ్స్ నినాదంతో ఏర్పాటు చేసిన బోర్డుపై అతిథులు సంతకాలు చేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి మంత్రి జెండా ఊపి 5K రన్ ను ప్రారంభించారు. అనంతరం స్వయంగా 5K రన్ ను పూర్తి చేసి విజేతలుగా నిలిచిన మొదటి 15 మంది విద్యార్థులకు సైకిల్ లను బహుమతులుగా అందజేశారు. కలెక్టర్ చౌరస్తా, ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, నేతాజీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వద్ద ప్రత్యేకంగా కేటాయించిన టోకెన్లు తీసుకుని తిరిగి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు రన్ లో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన పదిమంది పురుషులకు, ఐదుగురు మహిళలకు అతిథులు బహుమతులు అందించారు. రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, dfo ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడమ బొజ్జు పటేల్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్, డిఎస్పి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈమేరకు మంత్రి జూపల్లి కృష్ణ రావు మాట్లాడుతూ... జీవితం విలువైనదని, దానిని నలుగురికి ఉపయోగపడేలా జీవించాలని తెలిపారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు గర్వపడేలా ఎదగ వచ్చని తెలియజేశారు. కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు.

# రిమ్స్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**అదిలాబాద్, మహా:** ప్రభుత్వ ఆస్పత్రిలో పారిశుధ్యం సక్రమంగా లేని కారణంగానే రోగులు ప్రయివేట్ వైపు మొగ్గు చూపుతున్నారని, ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేల చూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన రిమ్స్ ఆస్పత్రితో పాటు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సందర్శించారు. ఈ క్రమంలో రిమ్స్ లో పైపుల నుంచి నీరు లీకై గోడలకు పాకుతూ ఉండటాన్ని గమనించిన మంత్రి రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ను వివరణ అడిగారు. నిర్వహణ సక్రమంగా లేకపోతే దాన్ని సరి చేయాలని సూచించారు. పారిశుధ్య పనుల్లో పైపుల క్లినింగ్ తమ పరిధిలో ఉండదని కాంట్రాక్టర్ చెప్పారు. కాంట్రాక్ట్ తీసుకునే సమయంలో నియమ నిబంధనలు స్పష్టంగా ఉండే విధంగా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఏజెన్సీని రద్దు చేసి మళ్లీ టెండర్ వేసేలా ప్రణాళికలు తయారు చేయాలని పేర్కొన్నారు. అక్కడి నుంచి ఓపీలో వైద్యులతో మాట్లాడి రోగుల వివరాలను తెలుసుకున్నారు. రోగులకు ఇబ్బంది లేకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. రిజిస్టర్ ను పరిశీలించారు. అంతకు ముందు రిమ్స్ సందర్శనకు వచ్చిన మంత్రిని డైరెక్టర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు ఎక్కువ శాతం పేద రోగులే వస్తారన్నారని తెలిపారు. వారికి పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాంట్రాక్ట్ తీసుకునే సమయంలో కొన్ని మార్పులు చేయాలని భావిస్తున్నామన్నారు. మార్పులు చేర్పులు చేసి కార్పొరేట్ ఆస్పత్రిలో ఏ పద్దతిలో ఉండాలో కాంట్రాక్ట్ ను రెన్యూవల్ చేసేలా ప్రణాళికలు చేస్తామన్నారు. రోగులకు మంచి వాతావరణంతో పాటు నాణ్యమైన వైద్యం అందిస్తామన్నారు. వైద్యులు కూడా సమనర్థవంతంగా పని చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపీ గోడం నగేష్, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎఫ్ఎ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జిలు కంది శ్రీనివాస రెడ్డి, అజ్మీర శ్యాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అభిమానం అనేక రకాలు

**ఆవుదూడకు వైఎస్ఆర్ పేరు**

**హైదరాబాద్, మహా :** అభిమానం పలురకాలు. అందులో తమ అభిమాన నాయకులకు కార్యకర్తలు వినూత్నంగా చాటుకోవటం తరచూ చూస్తుంటాం. అందులో భాగంగానే ఓ బీజేపీ కార్యకర్త తమ అభిమాన నాయకుడి పుట్టిన రోజును పురస్కరించుకుని తన ఆవు దూడకు ఆయన పేరు పెట్టుకుని అబిమానం చాటుకున్న సంఘటన అన్నోజీగూడలో జరిగింది. మేడ్చల్ నియోజకవర్గం వర్గం పోచారం మున్సిపాలిటీ అన్నోజీగూడ లక్ష్మీ నరసింహ కాలనీకి చెందిన బీజేపీ కార్యకర్త శ్రీకాంత్ మేడ్చల్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి (వైఎస్ఆర్) జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకతను చాటుకోవాలనుకున్నాడు. అందుకని ఆయన పుట్టిన రోజున తన గౌరి అనే అవుకు అప్పుడే పుట్టిన దూడకు వైఎస్ఆర్ అని పేరు పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నాడు. స్థానిక బీజేపీ నేతలను కార్యకర్తలను ఆహ్వానించి తన ఆవుదూడకు వైఎస్ఆర్ పేరు పెట్టి తమ నేత ఏనుగు సుదర్శన్ రెడ్డిపై అభిమానాన్ని చాటుకోవటంతో అందరూ ఆయనకు అభినందనలు తెలిపారు.



## కారోబార్ల ను అన్యాయంగా
# అరెస్ట్ చేశారు

**కాటారం, మహా :** ఇంట్లో నిద్రిస్తున్న మమ్మల్ని పోలీసులు వివరాలు తెలుసుకోకుండా అన్యాయంగా అరెస్ట్ చేశారని కాటారం మండల కారోబార్లు ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్ లో కారొబార్ల చే కమీషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది కలిగించనప్పటికి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచారని తెలం గాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యునై టెడ్ అసోసియేషన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ యూనియన్ కన్వీనర్ దోమల శ్రీనివాస్ అన్నారు. గురువారం అర్థ రాత్రి అరెస్టులు చేయడం బాధాకరమని అన్నారు. సిఐటియు యూనియన్ వాళ్లు హైదరాబాద్ లోని కమిషనర్ ముట్టడి కొరకు వెళ్తే పోలీసులు వివరాలు తెలుసుకోకుండా ముందస్తు అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదని అన్నారు. కనీసం మంచినీళ్లు భోజనం లేకుండా వదిలి పెట్టడం బాధాకరమని అన్నారు. శ్రీనివాస్ వెంట యూనియన్ సభ్యులు మెండ మల్లి కార్జున రావు, చిట్యాల శశికుమార్, బోర్లకుంట రవి, ఆత్కూరి రవి, కొండయ్య ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**కాటారం, మహా :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలను పెంపొందిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ ను చూస్తుండడంతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్, మల్హర్ మండలాల్లో మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. కాటారంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం డైనింగ్ హాల్ రిపేరు కోసం, ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పి ఆర్ ఈ ఈ ని అక్కడే ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాటారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీని ప్రారంభించి, సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల ప్రాథమిక పాఠశాలలకు సిఎస్ఆర్ నిధుల ద్వారా విద్యార్థుల కోసం 600 డ్యూయల్ డెస్క్ బెంచీలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా రెండు జతల బట్టలు, పుస్తకాలు, అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

# జీవో 49 అమలు కాకుండా చూస్తాం




- ఆదివాసీ గిరిజనులకు మంత్రి జూపల్లి హామీ
- పూర్తిగా రద్దు చేయాలని గిరిజనుల డిమాండ్

**ఆదిలాబాద్, మహా :** ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ను అమలు కాకుండా చూస్తామని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉట్నూర్ లోని ఐటీడీఏ మీటింగ్ హాల్ లో గిరిజన పెద్దలు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులను ఇబ్బందులకు గురిచేసే జీవో 49ను పూర్తిగా రద్దు చేయాలని ఎమ్మెల్యే లు, గిరిజన పెద్దలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆ జీవోకు సంబంధించి ప్రభుత్వం ఇంకా గెజిట్ విడుదల చేయలేదని.. ఈ విషయం అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారని గుర్తు చేశారు. ఇదే సందర్భంలో ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ ఇప్పటికే గెజిట్ విడుదల చేసిందని చెప్పారు. వెంటనే స్పందించిన మంత్రి అటవీ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీతో ఫోన్ లో మాట్లాడి అందరికి వినిపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గిరిజనులకు అన్యాయం చేసే ఏ పని ప్రభుత్వం చేయదని చెప్పారు. గిరిజనుల హక్కులు వాపస్ తీసుకోదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సదరు జీవోను నిలుపుదల చేసేందుకు ఎంత వరకైనా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశం లో ఎమ్మెల్యే లు వెద్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి, హరీష్ బాబు, కలెక్టర్లు రాజర్శి షా, వెంకటేష్ దొత్రే, ఐటీడీఏ పీఓ కుష్బు గుప్తా, స్పెషల్, ఎస్పీ లు అఖిల్ మహాజన్, క్రాంతి లాల్ పాటిల్, డిఎఫ్ఓ లు ప్రశాంత్ భాజీరావు పాటిల్, నీరజ్ కుమార్ టిబెరెవాల్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే ను పరామర్శించిన భూక్యా జాన్సన్ నాయక్

**ఆదిలాబాద్, మహా:** ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డిని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రి లో చికిత్స పొంది స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన్ను కలిసి మాట్లాడారు. ఘటన జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## నియోజకవర్గాల పునర్విభజనకు
# రంగం సిద్ధం..?

- తెలుగు రాష్ట్రాల్లో ఎన్ని సీట్లు పెరుగుతాయి...?
- 2027 జనగణన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం..
- ఏపీ, తెలంగాణలో శాసనసభ స్థానాల పెంపుతో కొత్త రాజకీయ సమీకరణాలకు అవకాశం
- పట్టణ ఓటర్ల ప్రభావంతో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మార్చే అవకాశం



**వరంగల్ మహా;** తెలుగు రాష్ట్రాలు ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్న నియోజకవర్గాల పునర్విభజనకు రంగం సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్థానాలు 175 నుంచి 225కు.. తెలంగాణ శాసనసభ స్థానాలు 119 నుంచి 153కు పెరిగే అవకాశాలున్నాయి. దేశంలో జన గణన 2027కి పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత రెండు రాష్ట్రాల శాసన సభల్లో స్థానాల పెంపునకు లైన్ క్లియర్ అయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014ను కేంద్రం జారీ చేసింది. దీంతో 2014, జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 170వ అధికరణలోని సెక్షన్ 15 ప్రకారం శాసనసభ స్థానాలను ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 153కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని విభజన చట్టం 2014లో సెక్షన్ 26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది. విభజన చట్టం ప్రకారం 2019 నాటికే రెండు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం, కేంద్రం పూర్తి చేస్తాయని రాజకీయపార్టీలు ఆశిస్తూ వచ్చాయి. కానీ.. ఆ ఆశలు అడియాసలయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లో శాసనసభ స్థానాల పునర్విభజనకు 2022, మే 5న కమిషన్‌ను ఏర్పాటుచేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనూ శాసనసభ స్థానాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కె.పురుషోత్తం రెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై కేంద్రం అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. దేశంలో జన గణన ప్రక్రియ 2027లో పూర్తవుతుందని.. ఆ తర్వాతే విభజన చట్టంలో సెక్షన్ 26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పెంపునకు నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని స్పష్టం చేస్తూ అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. ఈ పిటిషన్‌పై తీర్పును ఏప్రిల్ 30న సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం రిజర్వు చేసింది. జన గణన ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న అంశం ఏపీ విభజన చట్టంలో ఎక్కడా లేదు. ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళికంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. కానీ.. కేంద్రం జన గణనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పునర్విభజనను ముడిపెట్టింది. వాస్తవానికి దేశంలో జన గణన 2020లో ప్రారంభమై 2021 నాటికి పూర్తి కావాలి. కానీ.. 2020 ఫిబ్రవరి నుంచి 2022 వరకూ కరోనా మహమ్మారి మూడు విడతలుగా దేశ వ్యాప్తంగా ప్రబలింది. దీంతో జన గణనను అప్పట్లో కేంద్రం వాయిదా వేసింది. అంతలోనే 2024 సార్వత్రిక ఎన్నికలు ముంచుకు రావడంతో ఆ అంశం మరుగున పడింది. కొద్దిరోజుల క్రితం దేశంలో జనగణన పైన కేంద్రం గజెట్ జారీ చేసింది. కాగా.. ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. దీంతో, ఇప్పుడు జనగణన పూర్తయిన తరువాత పెరిగే పార్లమెంట్ స్థానాల్లో మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. ఏపీలో లోక్ సభ స్థానాల సంఖ్య లో మార్పుల పైన జన గణన తరువాతనే స్పష్టత రానుంది. ప్రస్తుతం ఉన్న 25 లోక్ సభ స్థానాలను ఒక్కో జిల్లాగా మార్పు చేశారు. ఇదే కొనసాగితే.. ఇందులో దాదాపు ఆరు నుంచి ఎనిమిది వరకు ఎంపీ స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇక, జనగణనతో పాటుగా కులగణన చేస్తుండటంతో... రిజర్వేషన్ శాతాల్లో మార్పులు ఉండే అవకాశం కనిపిస్తోంది. దీంతో.. ఎస్సీ - ఎస్టీ రిజర్వ్ స్థానాల సంఖ్య పెరగటం ఖాయమని భావిస్తున్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాలు కొన్ని జనరల్ కావటం ఖాయంగా కనిపిస్తోంది. ఇక.. పార్లమెంట్ కేంద్రంగా అసెంబ్లీ స్థానాలు రెండు వరకు పెరిగేలా పునర్విభజన చట్టంలో పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

- ఉట్నూర్ లో 50 నుండి వంద పడకల ఆస్పత్రి గా అప్ గ్రేడేషన్
- ప్రారంభించిన ఇన్చార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆదిలాబాద్, మహా:** ప్రజలందరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని జిల్లా ఇంచార్జి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలో జిల్లా ఆస్పత్రిలో 50 బెడ్స్ నుండి 100 బెడ్స్ గా రూ.13.75కోట్లతో అప్ గ్రేడేషన్ ప్రారంభానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్సీ విఠల్ లతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రజలు ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలన్నారు. ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సంబంధిత శాఖ మంత్రితో చర్చించి కృషి చేస్తానని పేర్కొన్నారు. అందరూ ఆరోగ్యంపై దృష్టిలో పెట్టుకొని రోగాల బారిన పడకుండా మంచి నాన్యమైన ఆహారం తీసుకోవాలని, రోగాలతో హాస్పిటల్ కి రాలేని పరిస్థితులు రావాలన్నారు. పూర్తి ఉచితంగా విద్యను అందించేందుకు ప్రభుత్వం ఖానాపూర్ నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై డోర్ టూ డోర్ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను ఆదేశించారు. ఆ సమయంలో బోయవాడకి చెందిన పరమేశ్వరి మంత్రి తో మాట్లాడారు. మా పిల్లలకు చదువులో, జాబ్స్ లలో అవకాశం కల్పించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే మంత్రి స్పందిస్తూ జాబ్ ల విషయంలో నైపుణ్యాలు ఉండాలని ప్రభుత్వ నోటిఫికేషన్ లకు పూర్తి స్థాయిలో చదువుకోవాలని సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ఏజెన్సీకి తలమానికంగా ఉన్న ఉట్నూర్ ఆస్పత్రికి డాక్టర్లు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇక్కడికి డాక్టర్లు రావడం లేదన్నారు. ఈ పోస్టులకు మంజూరు చేయడంతో పాటుగా భర్తీ చేసి ఇక్కడ జాబ్స్ చేసే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం అకాల మరణంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ జాదవ్ ఉపేందర్, శాఖల అధికారులు పాల్గొన్నారు



# బీఎస్ఎన్ఎల్ ఫ్లాష్ సేల్ త్వరలో.. ఎలాంటి ఆఫర్లు ఉంటాయో..

ప్రభుత్వ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ (BSNL) త్వరలో ఫ్లాష్ సేల్ నిర్వహించనుంది. తన సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఈ ఫ్లాష్ సేల్ ద్వారా వినియోగదారులకు ఉచిత డేటా, బ్రాడ్ బ్యాండ్ డీల్స్ లేదా డిస్కౌంట్లు లభించనున్నాయి. దేశంలో ఇటీవలే 5జీ సేవలను ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. పోస్ట్ పెయిడ్, ప్రీపెయిడ్ సిమ్ కార్డుల డోర్ డెలివరీని కూడా ప్రారంభించింది. తాజాగా వినియోగదారులను మరింత ఆకట్టుకునేందుకు త్వరలో బీఎస్ఎన్ఎల్ఫ్లాష్ సేల్ ఉంటుందని ప్రకటించింది.

**బీఎస్ఎన్ఎల్ ఫ్లాష్ సేల్ వివరాలు**

ఫ్లాష్ సేల్ గురించి బీఎస్ఎన్ఎల్ ఎక్స్ (ట్విట్టర్) లో టీజర్‌ను పోస్ట్ చేసింది. దానితో పాటు ఉన్న వీడియో క్లిప్ ఇలా ఉంది.. "ఏదో పెద్దది ల్యాండ్ కాబోతోంది! ఊహించని అనుభూతిని అనుభవించడానికి మీరు సిద్ధంగా ఉన్నారా?" అయితే ఫ్లాష్ సేల్ తేదీని మాత్రం వెల్లడించకుండా త్వరలోనే రానుందని పేర్కొంది. సేల్ సమయంలో ఎలాంటి ఆఫర్లు ఉంటాయో ఊహించండి అంటూ టీజ్ చేసింది. టీజర్ ప్రకారం బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు ఉచిత డేటా, బ్రాడ్ బ్యాండ్ డీల్స్ లేదా భారీ డిస్కౌంట్లు లభించవచ్చు.

వేగంగా వినియోగదారులను కోల్పోతున్న నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ ఈ ఫ్లాష్ సేల్ చేపడుతుండటం గమనార్హం. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఇటీవల విడుదల చేసిన టెలికాం సబ్స్క్రిప్షన్ డేటా ప్రకారం ఏప్రిల్లో బీఎస్ఎన్ఎల్ మొత్తం 2 లక్షల మంది యూజర్లను కోల్పోయింది. ఇదే కాలంలో యాక్టివ్ బీఎస్ఎన్ఎల్ సబ్స్క్రైబర్ల సంఖ్య 1.8 మిలియన్లు తగ్గినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.




# హైదరాబాద్‌లో ఇళ్ల అమ్మకాలు డౌన్

**న్యూఢిల్లీ:** హైదరాబాద్ మార్కెట్లో ఇళ్ల ధరలు పెరిగిపోవడంతో అమ్మకాలు చెప్పుకోతగ్గ స్థాయిలో పడిపోయాయి. రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ తాజా నివేదిక ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ (క్యూ1) మధ్య కాలంలో హైదరాబాద్ మార్కెట్లో ఇళ్ల అమ్మకాలు క్రితం ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చి చూసినప్పుడు 27 శాతం క్షీణించి 11,040 యూనిట్లకు పరిమితమయ్యాయి.


ఇదే కాలంలో ధరలు సగటున 11 శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా హైదరాబాద్ సహా టాప్-7 నగరాల్లో జూన్ త్రైమాసికంలో ఇళ్ల ధరలు సగటున 11 శాతం పెరిగాయి. ఈ పట్టణాల్లో ఇళ్ల అమ్మకాలు జూన్ త్రైమాసికంలో క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు 20 శాతం తక్కువగా 96,285 యూనిట్లుగా ఉండొచ్చన్నది అంచనా. క్రితం ఏడాది ఇదే కాలంలో ఈ ఏడు నగరాల్లో 1,20,335 యూనిట్లు అమ్ముడుపోవడం గమనార్హం. హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ ఎన్సీఆర్, ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్), బెంగళూరు, పుణె, కోల్‌కతా పట్టణాల్లో ఇళ్ల అమ్మకాలు పడిపోగా, ఒక్క చెన్నైలో మాత్రం పెరిగాయి.

**నగరాల వారీ డేటా..**

- జూన్ త్రైమాసికంలో అత్యధికంగా ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో ఇళ్ల ధరలు 27 శాతం పెరిగాయి. ఇక్కడ ఇళ్ల విక్రయాలు 14 శాతం క్షీణించి 14,255 యూనిట్లకు పరిమితమయ్యాయి. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఇళ్ల అమ్మకాలు 16,650 యూనిట్లుగా ఉండడం గమనార్హం.
- ఎంఎంఆర్‌లో ఇళ్ల అమ్మకాలు 25 శాతం పడిపోయి 31,275 యూనిట్లుగా ఉన్నాయి.
- బెంగళూరులో ఇళ్ల అమ్మకాలు 15,410 యూనిట్లకు పరిమితమయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలం విక్రయాలతో పోల్చితే 8 శాతం తక్కువ. ఇక్కడ ధరలు సగటున 12 శాతం పెరిగాయి.
- పుణెలో అమ్మకాలు 27 శాతం తగ్గి రూ.15,410 యూనిట్లుగా ఉన్నాయి.
- కోల్‌కతా నగరంలో 23 శాతం తక్కువగా 3,525 యూనిట్లు అమ్ముడయ్యాయి.
- చెన్నైలో 11 శాతం పెరిగి 5,660 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో అమ్మకాలు 5,100 యూనిట్లుగా ఉన్నాయి.

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు..

## సెన్సెక్స్ కొత్త మార్క్




బెంచ్ మార్క్ భారతీయ ఈక్విటీ సూచీలు వరుసగా నాలుగో సెషన్ లోనూ లాభాల బాటలో పయనించి, వారం చివరి ట్రేడింగ్ సెషన్ ను సానుకూలంగా ముగించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 303.03 పాయింట్లు లేదా 0.36 శాతం పెరిగి 84,058.90 వద్ద స్థిరపడింది. శుక్రవారం ఈ సూచీ 84,089.35 83,645.41 శ్రేణిలో ట్రేడ్ అయింది. నిఫ్టీ 50 కూడా 88.80 పాయింట్లు లేదా 0.35 శాతం లాభంతో 25,657.80 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 0.27 శాతం, 0.91 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ కన్జ్యూమర్ డ్యూరబుల్స్, రియల్టీ, ఐటీ, ఎఫ్ఎంసీజీ సూచీలు మినహా ఎన్ఎస్ఈలోని ఇతర సెక్టోరల్ ఇండెక్స్‌లన్నీ లాభాల్లో ముగియగా, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ 1.19 శాతం లాభపడింది. ఎన్ఎస్ఈలో 2,986 షేర్లలో 1,681 షేర్లు లాభాల్లో, 1,229 షేర్లు నష్టాల్లో ముగియగా, 76 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. 86 స్టాక్స్ 52 వారాల గరిష్టాన్ని తాకగా, 24 స్టాక్స్ 52 వారాల కనిష్టాన్ని తాకాయి. అప్పర్ సర్క్యూట్ ను తాకిన స్టాక్స్ సంఖ్య 105కు పెరగ్గా, లోయర్ సర్క్యూట్ పరిమితులకు 40 పడిపోయాయి. ఎన్ఎస్ఈలో అన్ని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5.32 లక్షల కోట్లుగా ఉంది. మార్కెట్ ఒడిదుడుకులను అంచనా వేసే ఇండియా వీఐఎక్స్ 1.60 శాతం క్షీణించి 12.39 పాయింట్ల వద్ద స్థిరపడింది.

# సోనీ కెమెరాతో పోకో కొత్త ఫోన్




స్మార్ట్‌ఫోన్స్ బ్రాండ్ తాజాగా ఎఫ్-సిరీస్‌లో ఎఫ్7 ఫోన్‌ను ఆవిష్కరించింది. దీని ప్రారంభ ధర రూ.29,999 నుంచి రూ.31,999 వరకు ఉంటుంది. 7,550 ఎంఏహెచ్ బ్యాటరీ, 90 వాట్స్ టర్బో చార్జింగ్, స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 4 చిప్‌సెట్, 6.83 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, 50 ఎంపీ సోనీ ఐఎంఎక్స్882 కెమెరా తదితర ఫీచర్లు ఇందులో ఉన్నాయని సంస్థ ప్రోడక్ట్ మార్కెటింగ్ మేనేజర్ సచిన్ దేవ్ తెలిపారు. నాలుగేళ్ల వరకు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, 6 ఏళ్ల వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్ లభిస్తాయి. జులై 1 నుంచి ఫ్లిప్‌కార్ట్‌పై ఎక్స్‌క్లూజివ్‌గా అమ్మకాలు ప్రారంభమవుతాయి. తొలి రోజున హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ తదితర కార్డులపై రూ.2,000 డిస్కౌంటు, రూ.2,000 వరకు ఎక్స్చేంజ్ బోనస్ పొందవచ్చని దేవ్ చెప్పారు.






# హార్ముజ్ మూసివేత గండం గడిచినట్లేనా?!

ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికాల యుద్ధం నేపథ్యంలో హార్ముజ్ జల సంధిని మూసివేస్తామని ఇరాన్‌ప్రకటించడం కలకలం రేపింది. దీనికి ఎందుకంత ప్రాధాన్యం? ఇది ఇరాన్‌కు ఉత్తర భాగంలో, ఒమన్, యూఏఈ దేశాలకు పశ్చిమ భూభాగంలో ఉంటుంది. ఈ జలసంధి ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల్లో 50 కి.మీ. వెడల్పుతో ఉంటుంది. లోతు చాల ఎక్కువగా ఉండి పెద్ద రవాణా నౌకలు కూడా ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. ఇది గల్ఫ్ దేశాలను అరేబియా సముద్రానికి అనుసంధానిస్తుంది. హార్ముజ్ జలసంధి ద్వారా ఒక్క ఇరాన్ కాకుండా ఇంకా గల్ఫ్ దేశాలైన ఇరాక్, కువైట్, ఖతర్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా ఆయిల్ సరఫరా చేస్తుంటాయి. అమెరికాలోని ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ అంచనా ప్రకారం 2023లో ఈ జలసంధి ద్వారా 2 కోట్ల బారెళ్ల క్రూడ్ ఆయిల్ని ఆ యా గల్ఫ్ దేశాలు సరఫరా చేశాయి. దీని విలువ సుమారు 600 బిలియన్ల డాలర్లు. ఇది ఒక్క ఏడాదిలో జరిగిన ఆయిల్ సరఫరా విలువ. యూకే ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మాజీ డైరెక్టర్ సర్ అలెక్ యూన్గర్ అంచనా ప్రకారం ఈ జలసంధిని మూసివేయడం వల్ల ఆయిల్ రేట్లు అంచనాకు మించి పెరిగే అవకాశ ముంటుంది. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఈ జలసంధి ద్వారా ముఖ్యంగా ఆసియా దేశాలకు ఆయిల్ సరఫరా అవుతోంది. చైనా దిగుమతి చేసుకొనే 90% ఆయిల్ ఒక్క ఇరాన్ నుంచే సప్లై అవుతుంది. ఇండియా 60% క్రూడ్‌ను దిగుమతి చేసుకుంటోంది. దక్షిణ కొరియా 60%, జపాన్ ఉపయోగించే ఆయిల్‌లో మూడొంతులు ఈ జలసంధి ద్వారానే దిగుమతి అవుతోంది. ముఖ్యంగా చైనా, దక్షిణ కొరియాలో ఉత్పత్తి అయ్యే అన్ని వస్తువుల ధరలూ దీని మూసివేత వల్ల బాగా పెరిగే అవకాశంఉంటుంది. ఈ దేశాల వస్తువులు ఒక్క అమెరికానే కాకుండా ప్రపంచంలోని అనేక దేశాలు వాడటంతో అంతటా ద్రవ్యోల్బణం పెరిగి పోతుంది. అయితే ప్రస్తుతం యుద్ధం ఆగిపోయింది కనుక హార్ముజ్ మూసివేత నిర్ణయాన్ని విరమించినట్టు వస్తున్న వార్తలు నిజమైతే అదే పదివేలు!

# కుబేరుడి పెళ్లి సందడి షురూ...

## అంగరంగ వైభవంగా మూడు రోజుల ముచ్చట

ప్రపంచ కుబేరుడు అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ పెళ్లి సందడి మొదలైంది. 61 ఏళ్ల టెక్ బిలియనీర్, 55 ఏళ్ల ప్రేయసి లారెన్ సాంచెజ్‌తో వెడ్ లాక్ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రాంభమైనాయి. గురువారం తమ మూడు రోజుల వివాహ వేడుకలు షురూ అయ్యాయి. ఈ వేడుకలకు కిమ్ చ ఖ్లో కర్దాషియాన్, ఓప్రా విన్‌ఫ్రే , ఓర్లాండో బ్లూమ్ వంటి టాప్ మోస్ట్ గెస్ట్‌లతో వేదిక కళకళలాడింది. బెజోస్, సాంచెజ్ 16వ శతాబ్దపు గ్రాండ్ కెనాల్ పై ఉన్న విలాసవంతమైన అమన్ హోటల్ లో బస చేయగా, ప్రపంచంలోని పురాతన చలనచిత్రోత్సవానికి నిలయంగా ప్రసిద్ధి చెందిన శుక్రవారం వెనిస్ సరస్సులోని ఒక ద్వీపంలో ప్రముఖ అతిథులు హాజరయ్యే విలాసవంతమైన మరియు ప్రైవేట్ వేడుకలో వెనిస్,బెజోస్, సాంచెజ్‌తో వివాహం చేసుకోనున్నారు.శాన్ గియోవన్నీ ఎవాంజెలిస్టా అనే చిన్న ద్వీపంలో ఉన్న విల్లా బాస్లిని తోటలలో గురువారం అతిథులు విందారగించారు. వివాహ వేడుక శనివారం తుది పార్టీతో ముగుస్తుంది. మరోవైపు ఇటాలియన్ మీడియా ప్రకారం, ద్వీపంలో బహిరంగ యాంఫిథియేటర్ లో వివాహం జరుగుతుంది. వేడుక తర్వాత, ఈ జంటకు ప్రముఖ ఒపెరా గాయని ఆండ్రియా బోసెల్లి కుమారుడు మాటియో బోసెల్లి సెరినేడ్ చేస్తారని సమాచారం. ఈ వివాహ వేడుకల కోసం సాంచెజ్ 27 విభిన్న దుస్తులను సిద్ధం చేసినట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. సగం మంది ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్లు వీటిని రూపొందించారట. అంతేకాదుతమ వేడుకల్లో భాగంగా, బెజోస్ ,సాంచెజ్ నగరానికి 3.5 మిలియన్ల డాలర్లు (దాదాపు 30కోట్లు) విరాళంగా ఇస్తున్నారని వెనెటో ప్రాంతీయ అధ్యక్షుడు లూకా జైయా తెలిపారు.





**నటాషా పూనవాలా, ఇవాంకా ట్రంప్ సందడి**

లవ్ బర్డ్స్ పెళ్లి సందడికోసం వెనిస్ చేరుకున్నామంటూ ఇవాంకా ట్రంప్ కొన్ని ఫోటోలను ఇన్‌స్టాలోపోస్ట్ చేసింది. భారతీయ దాతృత్వవేత్త , ఫ్యాషన్ ఐకాన్ నటాషా పూనవాలా ఈ వెడ్డింగ్ బాష్‌లో అద్భుతంగా కనిపించారు. ఆమె రూపానికి ఫ్యాన్స్‌మాత్రమే కాదు స్వయంగా వధువు సాంచెజ్ కూడాఫిదా అయినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియోను నటాషా ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది సెలబ్రిటీలు, ప్రముఖ అతిథులతోపాటు, జోర్డాన్ క్వీన్ రానియా, NFL స్టార్ టామ్ బ్రాడీ, అమెరికన్ డిజైనర్ స్పెన్సర్ ఆంట్లే, గాయని అష, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ ఉన్నారు. వీరిని చేరవేసేందుకు మెగా యాచ్‌లు ,వెనిస్‌లోని మార్కో పోలో విమానాశ్రయంలో కనీసం 95 ప్రైవేట్ విమానాలు ల్యాండింగ్ అనుమతిని అభ్యర్థించాయి. అయితే, ఈ వేడుకపై పర్యావరణవేత్తలు స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'నో స్పేస్ ఫర్ బెజోస్' అనే నినాదాలతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. నగరంలోని ప్రధాన కాలువలు, సెంట్రల్ వెనిస్‌లోని పలు పర్యాటక ప్రాంతాలను దిగ్బంధించాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. కాగా గతంలో జర్నలిస్టు, యాంకర్‌గా పనిచేసిన లారెన్ శాంచెజ్ జెఫ్ బెజోస్‌లు 2018 నుంచి డేటింగ్‌లో ఉన్నారు. 2019లో భార్య మెకంజీ స్కాట్‌తో బెజోస్ విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత గతేడాది లారెన్ శాంచెజ్‌తో బెజోస్ నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే.

# సంచలన సైకో

# ట్విటర్ కిల్లర్ ఉరితీత

జపాన్‌లో సుమారు మూడేళ్ల తర్వాత మరణశిక్ష అమలు చేశారు. 'ట్విటర్ కిల్లర్'గా పేరున్న తకహిరో షిరాయిషిని శుక్రవారం ఉరి తీసినట్లు ఆ దేశ న్యాయశాఖ అధికారికంగా ప్రకటించింది. సోషల్ మీడియాలో పరిచయం పెంచుకుని.. ఆపై అతికిరాతంగా హత్యాచారం చేయడంతో ఇతనికి ఆ పేరు ముద్రపడింది. సంచలనం సృష్టించిన ఈ సీరియల్ కిల్లర్ ఉదంతంతో.. షాకింగ్ విషయాలే వెలుగు చూశాయి అప్పట్లో.. సామాజిక వేదిక ట్విట్టర్‌లో పరిచయమైన బాలికలను, మహిళలకు నమ్మించి.. మాయమాటలు చెప్పి తకహిరో షిరాయిషి(Takahiro Shiraishi).. తన అపార్టుమెంట్‌కు రప్పించుకుని లైంగికదాడికి పాల్పడేవాడు. ఆపై డబ్బు, ఇతర విలువైన వస్తువులు లాక్కుని.. అనంతరం చంపేసి వారి తల, మొండెం, కాళ్లు, చేతులు.. శరీర భాగాలన్నీ ముక్కలుగా నరికిపడేసేవాడు. 2020లో ఈ సీరియల్ కిల్లర్‌కు టోక్యో కోర్టు మరణశిక్ష విధించింది. తకహిరో షిరాయిషి.. ట్విట్టర్‌లో ఆత్మహత్యకు సంబంధించిన పోస్టులు పెట్టే యువతనే టార్గెట్‌గా చేసుకునేవాడు. బాధను తనతో పంచుకోమంటూ మాటల కలిపి.. స్నేహం చేసేవాడు. అనంతరం ఇద్దరం కలిసి చనిపోదామంటూ నమ్మకం కలిగించేవాడు. ఆ తరువాత తన ఇంటికి రప్పించి వారిని హతమార్చేవాడు. ఇలా ఏకంగా తొమ్మిది మందిని హత్య చేశాడు.






వారిలో 26 ఏళ్ల లోపు ఎనిమిది మంది మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. తకహిరో షిరాయిషి 1990లో జపాన్‌లో జన్మించాడు. అతను "ట్విటర్ కిల్లర్"గా ప్రసిద్ధి చెందాడు. ఎందుకంటే అతను ట్విటర్ వేదికగా ఆత్మహత్య ఆలోచనలు ఉన్న వ్యక్తులను టార్గెట్ చేసి, వారిని తన అపార్ట్‌మెంట్‌కు రప్పించి హత్య చేశాడు కాబట్టి.

**హత్యల మోడ్ ఆఫ్ ఆపరేషన్**

2017 ఆగస్టు నుంచి అక్టోబర్ మధ్య, అతను 15-26 ఏళ్ల వయసున్న 8 మంది యువతులు, ఒక యువకుడిని హతమార్చాడు బాధితులను మాయ చేసి, "ఆత్మహత్యలో సహాయం చేస్తానని" చెప్పి తన ఇంటికి రప్పించేవాడు హత్య చేసిన తర్వాత, శరీర భాగాలను ముక్కలుగా చేసి ఫ్రిజ్‌లలో దాచేవాడు అతని అపార్ట్‌మెంట్‌లో 9 తలలు, చేతులు, కాళ్ల ఎముకలు లభించాయి 2020లో కోర్టు అతనికి మరణదండన విధించింది అతను మొదట హత్య చేశానని చెప్పినా, తర్వాత ఆ వాదనను తిరస్కరించాడు 2025 జూన్ 27న జపాన్‌లో అతనికి ఉరిశిక్ష అమలు చేశారు ఈ కేసు జపాన్‌ను తీవ్రంగా కుదిపేసింది. సోషల్ మీడియా వేదికలపై భద్రత, ఆత్మహత్యలపై చర్చలు ముమ్మరమయ్యాయి. జపాన్‌లో మరణశిక్షపై ప్రజల మద్దతు ఎక్కువగా ఉండటంతో ఈ తీర్పు పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.



## వార్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్

థియేటర్స్‌లో 'వార్ 2'కి యాభై రోజుల కౌంట్‌డౌన్ మొదలైంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ లీడ్ రోల్స్‌లో నటించిన స్పై యాక్షన్ సినిమా 'వార్ 2'. 'వైఆర్ఎఫ్ (యశ్‌రాజ్ ఫిల్మ్స్)' స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన 'వార్ 2'ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఆదిత్యా చోప్రా నిర్మించారు. ఈ చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది.

కాగా ఈ సినిమా విడుదలకు సరిగ్గా 50 రోజులు ఉన్న నేపథ్యంలో ఈ సినిమాలో నటించిన ఎన్టీఆర్, హృతిక్ రోషన్, కియారా అద్వానీల పోస్టర్స్‌ను మేకర్స్ గురువారం విడుదల చేశారు. అలాగే 'వార్ 2' సినిమాను ఉత్తర అమెరికా, మిడిల్ ఈస్ట్, యూకె, యూరప్, ఆస్ట్రేలియా, ఆఫ్రికా, సౌత్ ఈస్ట్ ఆసియా సహా భారతదేశంలో ఐమ్యాక్స్ థియేటర్లలో విడుదల చేయనున్నట్లుగా కూడా మేకర్స్ తెలిపారు. "భారతీయ సినీ పరిశ్రమలో ఇద్దరు సూపర్ స్టార్స్ హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌ల మధ్య జరిగే ఈ అద్భుతమైన పోరును ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో ప్రదర్శించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులకు, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన అనుభూతిని అందించనున్నాం" అని తెలిపారు యశ్ రాజ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ నెల్సన్ డిసౌజా. "'యాక్షన్' చిత్రాలకే 'వార్ 2' సినిమా ఓ పాఠంలా ఉంటుంది. ప్రేక్షకులు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను ఐమ్యాక్స్‌లో మాత్రమే పొందగలరు" అని పేర్కొన్నారు ఐమ్యాక్స్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టఫర్ టిల్‌మన్.




### మురుగ పుస్తకంతో
## జూనియర్ ఎన్టీఆర్..
### త్రివిక్రమ్ సినిమా కోసమే ఈ ప్రిపరేషన్!

వెండితెరపై కార్తికేయుడిగా జూనియర్ ఎన్టీఆర్ కనిపించనున్నారనే వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. 'అరవింద సమేత వీరరాఘవ' చిత్రం తర్వాత హీరో ఎన్టీఆర్, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో మరో చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మైథాలజీ సినిమాలోనే కార్తికేయుడిగా ఎన్టీఆర్ కనిపిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈ వార్త నిజమయ్యేలా ఉంది. ఎందుకంటే 'వార్ 2' సినిమా వర్క్స్‌లో భాగంగా ముంబై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లిన ఎన్టీఆర్ చేతిలో 'మురుగ' (కార్తికేయుడు) పుస్తకం కనిపించింది.

**అందుకోసమే ఈ ప్రిపరేషన్**

దీంతో త్రివిక్రమ్‌తో చేయబోయే మైథాలజీ సినిమాకు ఎన్టీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, ఇందులో భాగంగానే మురుగ పుస్తకం చదువుతున్నారని ఆయన ఫ్యాన్స్ హ్యాపీ ఫీలవుతున్నారు. ఈ సినిమాను కల్యాణ్‌రామ్, సూర్యదేవర రాధాకృష్ణ నిర్మించనున్నారనే ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో 'డ్రాగన్' సినిమా చేస్తున్నారు ఎన్టీఆర్. కొరటాల శివతో 'దేవర 2' కమిట్ అయ్యారు. తమిళ దర్శకుడు నెల్సన్‌తో ఎన్టీఆర్ ఓ సినిమా చేస్తారని టాక్. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్‌తో ఎన్టీఆర్ చేయబోయే సినిమా చిత్రీకరణ ఎప్పుడు మొదలవుతుందనే చర్చ జరుగుతోంది. ఈ కాంబినేషన్ గురించి కూడా అధికారక ప్రకటన రావాల్సి ఉంది.

## తమ్ముడు కోసం బరువు పెరిగా..
### సినిమాల కోసం ఉద్యోగం మానేశా..



"మా కథకి 'తమ్ముడు' సరైన టైటిల్. సినిమా చూశాక ప్రేక్షకులు కూడా అదే మాట చెబుతారు. ఈ సినిమాలో నితిన్‌కి అక్క పాత్ర చేశాను. నటన పరంగా చూస్తే నితిన్ మెచ్యూర్డ్‌గా కనిపిస్తారు. చాలా కష్టమైన సన్నివేశాలను కూడా సులభంగా చేశారు" అని నటి లయ (Actress Laya) తెలిపారు. నితిన్ హీరోగా రూపొందిన చిత్రం 'తమ్ముడు'. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో వర్ష బొల్లమ్మ, సప్తమీ గౌడ కీలక పాత్రలు పోషించారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం జూలై 4న రిలీజ్ కానుంది. ఈ సినిమాలో నితిన్ అక్కగా ఝాన్సీ కిరణ్మయి పాత్రలో నటించిన లయ పంచుకున్న విశేషాలు.

**2023లో ఇండియాకు..**

వివాహం తర్వాత అమెరికాలో స్థిరపడిన నేను 2023 ఫిబ్రవరిలో ఇండియాకు వచ్చాను. అప్పుడు కొన్ని యూట్యూబ్ చానల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చాను. ఆ ఇంటర్వ్యూలు చూసిన 'తమ్ముడు' మూవీ టీమ్ నుంచి జూన్‌లో నాకు ఫోన్ వచ్చింది. నటిస్తారా? అని అడిగితే ఓకే అన్నాను. 'తమ్ముడు' కథ ఓ లైన్‌గా చెప్పారు. ఝాన్సీ కిరణ్మయి పాత్ర కోసం బరువు పెరగాలని చెప్పడంతో స్వీట్స్ బాగా తిని, 7 కిలోలు బరువు పెరిగాను. ఆ తర్వాత హైదరాబాద్‌కి వచ్చాక పూర్తి కథ విన్నాను. నా రీ ఎంట్రీకి 'తమ్ముడు' సరైన సినిమా అని బలంగా అనిపించి, నటించాను.

**ఉద్యోగం మానేశా**

'తమ్ముడు' సినిమా కోసం హైదరాబాద్ రావాలనుకున్నప్పుడే అమెరికాలో సాఫ్ట్‌వేర్ జాబ్ మానేశాను. అవకాశాలు కోరుకున్నప్పుడు రావు... అందుకే ఇండస్ట్రీ నుంచి వచ్చిన అవకాశం వదులుకోకూడదని వచ్చేశా. ఈ సినిమాలో బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్ భిన్నంగా ఉంటుంది. ఝాన్సీ కిరణ్మయి స్ట్రిక్ట్ ఆఫీసర్. కుటుంబాన్ని చూసుకుంటూనే, ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తుంటుంది. నా క్యారెక్టర్‌లో స్ట్రిక్ట్‌నెస్‌తో పాటు ఎమోషన్, అఫెక్షన్ కూడా ఉంటాయి.

**అమెరికాలోనే కాదు హైదరాబాద్‌లోనూ..**

కథలో ప్రాధాన్యం ఉన్న పాత్రల్లోనే నటించాలని అనుకుంటున్నాను. నేను అమెరికా నటిని కాదు... పక్కా హైదరాబాద్ నటినే. నాకు అమెరికాలో ఇల్లు ఉంది. హైదరాబాద్‌లోనూ ఉంది. నాకోసం ఫ్లైట్స్‌లో బిజినెస్ క్లాస్ టికెట్స్, స్టార్ హోటల్స్‌లో వసతి ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. సినిమాలు ఉన్నప్పుడు హైదరాబాద్‌లోని నా ఇంట్లో ఉంటాను. ప్రస్తుతం శివాజీగారితో చేస్తున్న ఓ సినిమా తుది దశకు వచ్చింది. కొన్ని కథలు వింటున్నాను.

## ఈ కారణంతోనే విజయ్ ఆంటోనీ సినిమాను విడుదల చేస్తున్నా: సురేష్ బాబు




కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనీ నటించిన కొత్త సినిమా 'మార్గన్' నేడు (జూన్ 27)న విడుదలైంది. లియో జాన్ పాల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాతో విజయ్ మేనల్లుడు అజయ్ ధీషన్ విలన్‌గా చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యాడు. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సముద్రఖని, దీప్షిక తదితరులు కీలక పాత్రలలో నటించారు. అయితే ఈ చిత్రాన్ని తెలుగులో నిర్మాత డి. సురేష్ బాబు విడుదల చేశారు. ఈ క్రమంలో ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. 'మ్యూజిక్ డైరెక్టర్ నుంచి హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా విజయ్ ఆంటోనిగారి ప్రయాణాన్ని నేను చూస్తూనే ఉన్నాను. ఆయనకు సినిమాల పట్ల చాలా ప్యాషన్ ఉంది. నేను అలాంటివారు తీసే చిత్రాలని ఇష్టపడుతుంటాను. అందుకే 'మార్గన్' సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నాను' అని సురేష్ బాబు అన్నారు. సినిమా విడుదల సందర్భంగా 'మార్గన్ ప్రీ రిలీజ్ లైవ్ ఇంటరాగేషన్' అంటూ యూనిట్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విజయ్ ఆంటోని మాట్లాడుతూ.. "సురేష్‌బాబుగారు మా సినిమాను రిలీజ్ చేస్తుండటమే మా తొలి సక్సెస్. ఇక 'మార్గన్' సాధారణ సీరియల్ కిల్లర్ చిత్రం కాదు. కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. ఫస్ట్ నుంచి లాస్ట్ ఫ్రేమ్ వరకు ప్రేక్షకులను తప్పకుండా మెప్పిస్తుంది.' అని అన్నారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తొలి ఆరు నిమిషాల మూవీని చిత్ర యూనిట్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

## నన్నందరూ ఏడిపిస్తారు.. స్టేజీపై హీరో ఎమోషనల్..



సిద్దార్థ్ హీరోగా నటించిన 40వ సినిమా 3 BHK. హైదరాబాద్‌లో గురువారం ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా హీరో భావోద్వేగానికి లోనయ్యాడు. సిద్దార్థ్ మాట్లాడుతూ.. నా తల్లిదండ్రులు కూడా 3 BHKలోనే ఉండేవారు. నటుడిగా నాకిది 40వ సినిమా. 3BHK మూవీ చేస్తున్నానని చెప్పగానే నాన్న (సూర్యనారాయణన్) ముఖంలో సంతోషం కనిపించింది. ఒకరకమైన తృప్తి, ఒకింత గర్వం కనబడింది.

**నాకోసం సంపాదనంతా..**

ఈ సినిమాలో అందరూ నన్ను ఏడిపిస్తారు. ఇదొక ఎమోషనల్ ఫిలిం. ఈ మూవీ చేసినందుకు సంతోషంగా ఉంది. నా తల్లిదండ్రులు నన్ను ఎంతగానో నమ్మారు. నా జీవితం బాగుండాలని వారు సంపాదించినదంతా ఖర్చుపెట్టారు. నన్ను నమ్మి ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన డైరెక్టర్‌కు థాంక్యూ అంటూ కర్చీఫ్‌తో కన్నీళ్లు తుడుచుకున్నాడు.

**సినిమా**

సొంతిల్లు అనేది ఎన్నో మధ్యతరగతి కుటుంబాల కల. మామూలు మిడిల్ క్లాస్ ఫ్యామిలీ ఆ కల నెరవేర్చుకుందా? లేదా? దానికోసం ఏ చేశారన్నదే 3 BHK కథ. శరత్‌కుమార్, దేవయాని, చైత్ర, యోగిబాబు కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం జూలై 4న విడుదల కానుంది.



### మ్యాడ్ హీరో కొత్త సినిమా..
## హీరోయిన్ ఎవరో తెలుసా?

'మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్' చిత్రాల్లో నటించిన సంగీత్ శోభన్ సోలో హీరోగా ఓ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రానికి మానసా శర్మ దర్శకత్వం వహించనున్నారు. 'కమిటీ కుర్రోళ్లు' వంటి సక్సెస్‌ఫుల్ సినిమా తర్వాత నిహారిక కొణిదెల నిర్మించనున్న చిత్రం ఇది. ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు 'ఆయ్, క' చిత్రాల ఫేమ్ నయన్ సారికను ఎంపిక చేసినట్లుగా మేకర్స్ గురువారం ప్రకటించారు. "జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' (ఇందులో సంగీత్ శోభన్ లీడ్ యాక్టర్) వెబ్ సిరీస్‌కి రచయితగా, 'బెంచ్‌లైఫ్' సిరీస్‌కి దర్శకురాలిగా చేసిన మానసా శర్మ దర్శకత్వం వహించనున్న తొలి చిత్రం ఇది" అని యూనిట్ పేర్కొంది.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

## ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య, విద్య కళాశాలల్లో
# వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక
### రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

**హనుమకొండ, వరంగల్ మహా :** ప్రభుత్వ ఆసుపత్రుల తో పాటు వైద్య, విద్య కళాశాలలకు ఎన్ఎంసి నిబంధనల మేరకు సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేఎంసి,నర్సంపేట,జనగామ వైద్య కళాశాలల పర్యవేక్షణ కమిటీ ఛైర్పర్సన్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద స్నేహ శబరీష్, లతో కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ దాస్, వివిధ విభాగాధిపతులు, హనుమకొండ వరంగల్ జిల్లాల్లోని అనుబంధ ప్రభుత్వ ఆస్పత్రుల సూపరింటెండెంట్లతో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పనకు కావలసిన వివిధ అంశాలపై కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాకతీయ మెడికల్ కళాశాలలో బోధన, బోధనేతర, ల్యాబ్, సిబ్బంది, కావాల్సిన వసతులపై సమీక్షించారు. కేఎంసిలోని హేమటాలజి విభాగాన్ని, వైద్య విద్యార్థినుల వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి వాటిని గురించిన వివరాలను ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేఎంసి లో ఉన్న ప్రధానమంత్రి స్వస్త్య సురక్ష యోజన (పిఎంఎస్ఎస్ వై ) ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లాల కలెక్టర్లు, వైద్యాధికారులతో కలిసి కమిషనర్ సందర్శించి అక్కడున్న వనరులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్



ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ సమీపంలోని ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆస్పత్రిని కమిషనర్ సందర్శించి అక్కడికి వస్తున్న పేషంట్స్, అందిస్తున్న ఓపి సేవలను గురించి ఏ విధంగా మెడికల్ వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు, ఎలా తరలిస్తున్నారనే వివరాలను సంబంధిత వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఎంజీఎం తో పాటు సికేఎం ఆస్పత్రులను సందర్శించి వాటి వివరాలను, సమకూర్చాల్సిన సౌకర్యాలను గురించి వైద్యాధికారులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల్లో వనరుల కొరత, యూజీ మెడికల్ ఎడ్యుకేషన్ ఎన్ఎంసి నిబంధన ప్రకారం ఉండాల్సిన, సమకూర్చాల్సిన సౌకర్యాల గురించి కూలంకషంగా చర్చించారు. కాకతీయ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు, సౌకర్యాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. వరంగల్ ఎంజీఎం, ఆస్పత్రిని ఓపి విభాగాలను సందర్శించి ప్రతిరోజు ఎంతమంది ఓపి సేవలకు వస్తుంటారని, ఓపి నమోదు కోసం ఎన్ని కౌంటర్లను ఏర్పాటు చేశారని కమిషనర్ పర్యవేక్షకులను అడిగి తెలుసుకున్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఈ ఔషధీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. అదేవిధంగా ఎంజీఎం ఆసుపత్రిలో ఓపి సేవల విభాగంలో అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎంజీఎం ఆస్పత్రుల్లోని నియోనాటల్ వార్డులను, వంట గదిని సందర్శించి అక్కడున్న సౌకర్యాలు, కావలసిన పరికరాలు, డాక్టర్లు, నర్సుల వివరాలు కమిషనర్ వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి ఓపి విభాగం, ఆరోగ్యశ్రీ, లేబర్ రూమ్, నియోనాటల్ వార్డ్ ల ను కమిషనర్ సందర్శించి ఆయా వార్డుల వివరాలు, ఓపి సేవలు, రిఫరల్స్, ఫాలో అప్, ప్రసూతి సేవలను గురించి, వైద్యులు సిబ్బంది, తదితర వివరాలను వైద్యాధికారులను కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, టీజీఎంఐడిసి ఈఈ ప్రసాద్, కేఎంసి ఏడి రమేష్, ప్రసాద్, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరి, సికేఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ప్రభుత్వ ఛాతి, క్షయ వ్యాధుల ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ సునీత, ప్రాంతీయ కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భరత్ కుమార్ పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలకే కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు
### కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాక సన్నాహక సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**కాటారం, మహా :** కాంగ్రెస్ పార్టీలో క్షేత్రస్థాయి నుండి కష్టపడి పని చేసే, ప్రజాభిమానం కలిగిన నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందని పదవుల కోసం వెంపర్లాడాల్సిన అవసరం లేదని పదవులు లేకుండా కార్యకర్తలు పార్టీ కోసం పని చేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి వర్జిల్లా శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం కాటారం, మాలహర్ మండలంలోని తాడిచర్ల గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత అన్నాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ లింగాజీ, పరిశీలకులు కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి లు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ నిర్దేశించిన వ్యక్తిని గెలిపించే విధంగా కార్యకర్తలు



నాయకులు కృషి చేయాలని, పార్టీకి విరుద్ధంగా పోటీ చేసే వారిని సహించే ప్రసక్తి లేదని సున్నితంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి పటిష్టం చేసేందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రత్యేక ప్రణాళికతో సంస్థాగత ఎన్నికల కార్యాచరణ రూపొందించారని అదే అమలు చేస్తున్నారని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మండల శాఖ అధ్యక్ష పదవులకు కాటారం, మాలహర్ మండలాల్లో పలువురు నామినేషన్ దాఖలు చేశారు. మూడు నెలల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎంపిక చేసిన అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటినుండే కృషి చేయాలని మంత్రి పేర్కొన్నారు అర్హులైన ఆశావాహులను ఎంపిక చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పార్టీ పదవులు లేదా స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు అవకాశం ఉంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోట రాజబాబు, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, పంతకాని సమ్మయ్య , వోన్న వంశవర్ధన్ రావు, చీమల సందీప్, కారెంగల తిరుపతి, తెప్పెల దేవేందర్ రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, నాయిని శ్రీనివాస్, ఆంగోతు సుగుణ, కుంభం స్వప్న,జాడి మహేశ్వరి, ఎలుబాక సుజాత, శకుంతల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రెడీమిక్స్ వాహనం ఢీకొట్టడంతో
# ప్రాణాపాయ స్థితిలో వ్యక్తి

- **అతివేగమే ప్రమాదానికి కారణం స్థానికులు**
- **రెడీమిక్స్ వాహనాల ఆగడాలను నియంత్రించాలి**
- **అనుమతులు లేని రెడీమిక్స్ ప్లాంట్లను తొలగించాలి**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని ఢీ కొట్టిన రెడీమిక్స్ లారీ, తీవ్ర గాయాలతో హాస్పిటల్లో చేరిక. శుక్రవారం మధ్యాహ్న సమయంలో, యాచారం మండలం, గునగల్ గ్రామానికి చెందిన ధార మహేందర్ అనే వ్యక్తి వండర్లా నుంచి కొంగరకలాన్ వెళ్లే మార్గమధ్యలో, కలెక్టరేట్ టీ జంక్షన్ వద్దకు రాగానే, అతివేగంగా వచ్చిన రెడీమిక్స్ వాహనం, మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతని, స్థానికులు 108కు ఫోన్ చేయగా అక్కడికి చేరుకున్న అంబులెన్స్ లో నగరంలోని కామినేని హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న ఆదిభట్ల పోలీసులు, ఘటన స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

**కలెక్టరేట్ వెళ్లే దారిలో ఈ ప్లాంట్లు ఉండడం గమనార్హం....**

రెడీమిక్స్ వాహనాలతో తరచూ ప్రమాదాలు... కొంగరకలాన్, సాహెబ్ గూడ పరిధిలో రెడీ మిక్స్ ప్లాంట్లు అధిక సంఖ్యలో ఉన్నాయి. అరకొరా అనుమతులతో ఈ ప్లాంట్ల నిర్వహణ కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వండర్లా నుంచి మంగళపల్లి మీదుగా సాగర్ హైవేకు వెళ్లే మార్గంలో రెడీమిక్స్ వాహనాలు అతివేగంతో వెళ్లడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లే దారిలో రెడీమిక్స్ ప్లాంట్లు ఉండడం గమనార్హం. ప్రతిరోజు జిల్లా అధికారులు ఈ మార్గం గుండా వెళ్తూ ఉంటారు. తరచూ రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో, రెడీ మిక్స్ ప్లాంట్ల నిర్వాహకులతో అధికారులు చర్చించి, ఈ ప్లాంట్లను వేరొక చోటికి తరలించేలా చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుచున్నారు.



### పోగొట్టుకున్న బ్యాగును తిరిగి
## అప్పగించిన సుబేదారి పోలీసులు

**హన్మకొండ మహా;** హనుమకొండ లోని గోపాలపూర్ కు చెందిన అమ్మద్ యూసఫ్ అలీ శుక్రవారం ఉదయం వ్యాపార నిమిత్తం హైదరాబాద్ కు వెళ్లి పని ముగించుకొని తిరిగి ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి తన వెంట బ్యాగ్ తీసుకొని అందులో ట్రిమ్మర్స్ (సెలూన్ ) షాప్ కు చెందినవి. టాక్సీ కార్ లో హనుమకొండ కు బయలుదేరి వస్తుండగా సాయంత్రం 6 గంటలకు నక్కలగుట్టలోని టీఎంసీ చేరుకోగానే తన వెంట తెచ్చుకున్న బ్యాగు కనిపించక పోయేసరికి వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్ కు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన సీఐ సీసీ కెమెరాల టెక్నీషియన్ అయిన పవన్ కుమార్ ను సంప్రదించి సీసీ కెమెరాల సహాయంతో పోగొట్టుకున్న బ్యాగులో సుమారు 1,50,000 విలువగల ట్రిమ్మర్స్ బ్యాగ్ ను తిరిగి యూసఫ్ ఆలీకి అప్పగించారు. ఇందుకు ఆయన సీఐ ఎం రంజిత్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# జాంగిర్ పీరు దర్గాను పెకిలించిన దుండగులు

**రంగారెడ్డి జిల్లా మహా:** ఇబ్రహీంపట్నం పరిధిలో ఉన్న జాంగిర్ పీరు దర్గాను ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి ఎలిమినేడు వెళ్లే రోడ్డులో చెరువు పక్కన ఉన్న జాంగిర్ పీర్ దర్గాను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. దర్గా కింద గుప్తనిధులు ఉండవచ్చు అనే ఆశతో, దుండగులు ఇంతటి ఆగైత్యానికి ఒడిగట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.





### ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై
## దృష్టి పెట్టండి
### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా;** ఆర్గనైజ్డ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శుక్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు. టాస్క్ ఫోర్స్ కార్యాలయానికి చేరుకున్న సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ మొదటగా టాస్క్ ఫోర్స్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు టాస్క్ ఫోర్స్ అధికారులు ఎలాంటి విధులు నిర్వహిస్తున్నారు..! ఇప్పటికి వరకు ఎలాంటి నేరగాళ్ళను పట్టుకున్నారు.. మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని, టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని, తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామనే భయం నేరస్థులకు కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసుల పై నమ్మకం, గౌరవాన్ని పెంపోందించాలని, అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**జి.సురేందర్ హైదరాబాద్ బ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న తీవ్రమైన ఉక్కపోత, వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం లభించనుంది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వాతావరణ మార్పులు వేసవి తాపం నుండి ఉపశమనం కల్పించడమే కాకుండా, ఖరీఫ్ సీజన్ సాగు పనులకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయని ఆశిస్తున్నారు.

**జిల్లాలకు హెచ్చరికలు..**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ ఉపరితల ఆవర్తనం క్రమంగా బలపడుతూ, రాష్ట్ర వాతావరణంలో గణనీయమైన మార్పులకు కారణం కానుంది. దీని ప్రభావంతో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, నాగర్కర్నూల్ వంటి పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అంటే.. ఈ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పిడుగుపాటు ప్రమాదాలపై ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో, ఎత్తైన చెట్ల కింద ఉండరాదని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వర్షాలు రైతన్నలకు శుభసూచకంగా మారనున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు వర్షాలు కురవడం వల్ల భూమి సాగుకు సిద్ధమవుతుంది, విత్తన శుద్ధి, ఎరువుల నిల్వ వంటి పనులు సకాలంలో ప్రారంభించడానికి వీలవుతుంది. వ్యవసాయ నిపుణులు రైతులను తమ సాగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే.. భారీ వర్షాల కారణంగా కొన్ని లోతట్టు ప్రాంతాల్లో జలమయమయ్యే ప్రమాదం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉంది. పట్టణ ప్రాంతాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థలు సరిగా లేని చోట్ల నీరు నిలిచిపోయి, ట్రాఫిక్కు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు.

## రహదారుల భద్రతపై
# అధికారులు తనిఖీలు నిర్వహించాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
- **వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత పై సమీక్షా సమావేశం**




**హన్మకొండ మహా;** రహదారుల భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్ అండ్ బి, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత పై రోడ్లు, భవనాలు, పోలీస్, జాతీయ రహదారులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సంబంధిత శాఖలు రోడ్డు భద్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల్లో రద్దీ ప్రాంతాలు, ప్రమాదకర ప్రాంతాలు, క్రిటికల్ జంక్షన్స్ లను గుర్తించి సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కటాక్షపూర్ వద్ద నిర్మాణంలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు రేడియం తో కూడిన సైన్ బోర్డులు, బ్లింకర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి ఆ జాబితాను అందజేయాలన్నారు. ప్రమాదాల నివారణకు మూతలు లేని, నిర్మాణ పనులు జరుగుతున్న చోట్ల, మ్యాన్ హోల్స్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పలువురు అధికారులు సూచించిన అంశాలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవేస్ ఈఈ మనోహర్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.



### ఎమ్మెల్యే నాయిని ని కలిసిన వరంగల్
## క్రెడాయ్ నూతన కార్యవర్గం

**హన్మకొండ మహా;** హనుమకొండ జిల్లాలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖ సంస్థల సమాఖ్య క్రెడాయ్ నూతన కార్యవర్గ సభ్యులు, శుక్రవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన క్రెడాయ్ వరంగల్ చాప్టర్ ఎన్నికల్లో పదవుల్లోకి వచ్చిన నూతన ప్రతినిధులను ఎమ్మెల్యే హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో వారి పాలనతో రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో క్రెడాయి చైర్మన్ అరబెల్లి తిరుపతి రెడ్డి ,అధ్యక్షులు నాయిని అమరేందర్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎలెక్ట్ కంది శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శాకమూరి అమర్,ఉపాధ్యక్షులు మందల రవీందర్ రెడ్డి,లెక్కల రజనీ కాంత్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలు ఎ. కొండా రెడ్డి,ఆలేటి నాగరాజు ,E.C. సభ్యులు రిషిన్ రెడ్డి నూకల,రమేష్ బాబు రామంచ,వెంకటేశ్వర్లు టి,ఏకసాయి కుమార్ చింత, శ్రీనివాస్ నల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు
# ప్రత్యేక చర్యలు
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మహా :** విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీ vపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో గల ఆశ్రమ పాఠశాలను మండల తహశిల్దార్ సంధ్యారాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార స్వామిలతో కలిసి సందర్శించి తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహశిల్దార్, మండల పరిషత్ అభిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి వివిధ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. వివిధ సమస్యలపై గ్రామీణ,పట్టణ వాసులు అందించే పిర్యాదులు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. మండల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీటితో పాటు పారిశుద్ధ్య పనులు పకడ్బంధీగా చేపట్టాలని అధికారులను కోరారు.

**66 లక్షల వ్యయంతో వసతి గృహం గదులకు భూమి పూజ**

66 లక్షల వ్యయంతో నీల్వాయి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వసతి గృహం గదులకు బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం



వినోద్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఈమధ్య పూర్తి చేసిన ఇంటర్మీడియట్ నూతన తరగతులను వారు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉన్నత చదువులకు వెళ్ళే విద్యార్థులకు 18 సంవత్సరాలు వయస్సు పూర్తవుతుందని పేర్కొన్నారు. వీరందరూ ఓటరు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందాలని వెల్లడించారు. దేశ భవిష్యత్తు ను మార్చే అవకాశం రాజ్యాంగం ఓటు హక్కు ద్వారా మనకు మనకు వచ్చిందన్నారు. యువతులు ఉన్నత చదువులు అభ్యసించి వ్యాపారం, ఉద్యోగ రంగాలలో రాణించడం వల్ల కుటుంబం, సమాజాభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. 1 సంవత్సరం నుండి దాదాపు 150 కోట్ల రూపాయల నిధులతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ క్రింద అభివృద్ధి చేపట్టడం జరిగిందని తెలిపారు.



### తల్లి తండ్రులు లేని పిల్లలకు
### వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# ఆర్థిక సహాయం
### డాక్టర్ వన్నాల వెంకట రమణ

**వరంగల్ మహా;** అభాగ్యులకు అండగా నిలిచి ఎంతోమంది పేదవారి పిల్లల చదువులకు ఆర్థిక సాయాన్ని అందిస్తూ నిరుపేదలను ఆదుకుంటున్న వాక్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం. అనుకోకుండా ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఉప్పుల నవదీప్ స్రవంతి దంపతుల పిల్లల చదువులకు గత మూడు సంవత్సరాల క్రితం వాగ్దానం చేసిన విధంగా ఆ పిల్లలకు, ఈ సంవత్సరం కూడా చదువుల నిమిత్తం 24,000 రూపాయల ఆర్థిక సహకారాన్ని శుక్రవారం పిల్లల పెద్దనాన్న ఉప్పుల బాలు కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాక్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, గిరిశెట్టి రోహిత్, జగన్, అపురూప రజినీష్ నేత, రతన్ నోముల, కుచన క్రాంతి, మండ్లోజు జగన్, పట్టణ స్వర్ణకారసంఘం ప్రధాన కార్యదర్శి కట్ట రాజేందర్, వంగల శ్రీనివాస్, బాలు, శ్రవణ్, ముత్తినేని లక్ష్మణ్ , వంగల శ్రీనివాస్ తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.




## చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి

గత రెండు రోజుల క్రితం మంచిర్యాల ఎస్సి వెల్ఫేర్ డిగ్రీ కళాశాల వసతి గృహం పైనుండి దూకిన విద్యార్థిని కుమ్మరి స్వప్న (19) హైదరాబాద్ నేమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి దోశలను కఠినంగా శిక్షించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. మృతురాలు స్వప్న ఆసిఫాబాద్ జిల్లా, బెజ్జూరు మండలం, మార్తెడ్ గ్రామానికి చెందింది. ఆమె మంచిర్యాలలో బిజెడ్సి విద్యను అభ్యసిస్తుంది. గత మూడు నెలల కాలంలో ఈ హాస్టల్ భవనం పై నుండి ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య రెండు కు చేరింది. ఇప్పటివరకు మృతురాలు స్వప్న ఆత్మహత్యకు పాల్పడిందా లేక ఎవరైనా భవనం పై నుండి ఎవరైనా తోసేసారా అనే విషయం తేలలేదు. దీనితో ఆ వసతి గృహంలో ఉన్న బాలికల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నట్లు సమాచారం. తక్షణమే ఈ రెండు ఘటనలపై చోటు చేసుకున్న మిస్టరీని పోలీసులు త్వరగా చేదించి విద్యార్థినీలా తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## అంగరంగ వైభవంగా పూరి జగన్నాథ్ రథయాత్ర

**రాజేంద్రనగర్ మహా ;** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అత్తాపూర్ పాండురంగ నగర్ లో పూరి జగన్నాథ్ రథయాత్రను భక్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూరి జగన్నాథ్ రథయాత్రలో భక్తులతో పాటు మహిళలు యువకులు చిన్నారులు పాల్గొన్నారు. రథయాత్రలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులను అధికారులు కల్పించారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకను నిర్వహిస్తామని సురేష్ పండిత్ తెలిపారు.